
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

ఖమ్మం
5
శుక్రవారం, 9 మే 2025

నేడు మిట్టపల్లికి కేటీఆర్



రాయల వెంకట శేషగిరిరావు విగ్రహావిష్కరణ

తల్లాడ, మే 8 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుక్రవారం తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామానికి రానున్నారు. కేటీఆర్ పర్యటన షెడ్యూల్ ఇలా.. శుక్రవారం ఉదయం 10-30 గంటలకు హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి 11-35 గంటలకు తల్లాడ మండలం రేజర్ల (అంజనాపురం) హెలిప్యాడ్‌లో దిగుతారు. 11-45 గంటలకు రేజర్ల నుంచి రోడ్డుమార్గంలో ర్యాలీగా మిట్టపల్లి చేరుకుని మధ్యాహ్నం 12 గంటలకు డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ రాయల వెంకట శేషగిరిరావు విగ్రహం ఆవిష్కరిస్తారు. మిట్టపల్లిలో 12-15 గంటల నుంచి ఒంటిగంట వరకు బహిరంగ సభలో ప్రసంగిస్తారు. మధ్యాహ్నం 1-30 గంటల నుంచి రెండుగంటల వరకు రాయల శేషగిరిరావు ఇంటిలో భోజనం చేస్తారు. మధ్యాహ్నం 2-15 గంటలకు హెలీకాప్టర్‌లో హైదరాబాద్ తిరుగు పయనమవుతారు.



బాలప్పేటలో సభలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



మెడికల్ కళాశాల భవనాలకు శంకుస్థాపన చేస్తున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
మంత్రులు రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి

పేదలకు సూపర్ స్పెషాలిటీ
వైద్య సేవలు

- జిల్లా కేంద్రాల్లోనే అందుబాటులో ఉండేలా చర్యలు
- ఏడాది ప్రజాపాలనలో ఆరోగ్యశాఖకు రూ.11,487 కోట్ల నిధులు
- ఖమ్మంలో మెడికల్ కళాశాల నూతన భవనాల ద్వారా అధునాతన వైద్యం
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- ఖమ్మంలో మెడికల్ కళాశాల భవన సముదాయానికి శంకుస్థాపన
- పాల్గొన్న మంత్రులు రాజనర్సింహ, తుమ్మల, పొంగులేటి

ఖమ్మం, మే 8 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): తమది ప్రజా ప్రభుత్వమని, ప్రజలకు స్థానికంగానే సూపర్ స్పెషాలిటీ స్థాయిలో వైద్య సేవలు అందించడం లక్ష్యమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఖమ్మం నియోజకవర్గం లోని రఘునాథపాలెం మండలం బాలప్పేట సమీపంలో రూ.130 కోట్లతో నిర్మిస్తున్న ప్రభుత్వ మెడికల్ కళాశాల భవనాలకు గురువారం మంత్రులు దామోదర రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల అధ్యక్షతన నిర్వహించిన సభలో భట్టి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో వైద్య, ఆరోగ్యశాఖకు పెట్టిన బడ్జెట్ కంటే, ఒక్క ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం రెట్టింపు బడ్జెట్ కేటాయించి పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తోందన్నారు. 2014 నుంచి పదేళ్లపాటు రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖకు రూ.5,959కోట్లు ఖర్చు చేస్తే, ఇందిరమ్మ ప్రభుత్వం ఒక్క ఏడాదిలోనే రూ.11,482కోట్లు ఖర్చు చేసిందన్నారు.

రాజీవ్ ఆరోగ్యశ్రీకి గత పాలకులు ఏడాదికి రూ.54.12కోట్లు ఖర్చుచేస్తే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏడాదికి రూ.306 కోట్లు ఖర్చు చేశామన్నారు. విద్య, వైద్యరంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. ఖమ్మంలో నిర్మించే కొత్త మెడికల్ కళాశాల ద్వారా అధునాతన వైద్యం అందుబాటులోకి రాబోతోందన్నారు. పేదలు హైదరాబాద్ వెళ్లకుండా ఇక్కడే మెరుగైన వైద్యం పొందవచ్చన్నారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ పాలకులు ఉద్యోగులకు చేసిందేమిటో గుర్తుంచుకోవాలన్నారు. ఫామ్‌హౌస్‌లో పడుకున్న వారు ఇప్పుడు ప్రేలాపనలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నా, అప్పులు ఉన్నా.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 1వ తేదీనే ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు అందిస్తున్న విషయం గుర్తుంచుకోవాలన్నారు.

ఈ సభలో ఇంకా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, వైద్యారోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా, పోలీసు కమిషనర్ (మిగతా 6వ పేజీలో)

ప్రభుత్వ ఆస్పత్రులపై
విశ్వాసం కల్పించాలి

- రోగులకు భరోసా ఇచ్చేలా వ్యవహరించాలి
- నూతన భవనాలకు ప్రతిపాదనలు పంపండి
- జిల్లా ఆస్పత్రుల్లో తప్పనిసరిగా ఎంఆర్ఐ ఉండాలి
- జిల్లా ఆస్పత్రి స్థాయిని 600 పడకలకు పెంచాలి
- వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



సమీక్షిస్తున్న రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి రాజనర్సింహ

6

బాగా చూస్తున్నారా..?

- జిల్లా ఆస్పత్రిలో రోగులను ఆరా తీసిన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి రాజనర్సింహ
- మంత్రులు భట్టి, తుమ్మలతో కలిసి తనిఖీలు



రోగితో మాట్లాడుతున్న మంత్రి రాజనర్సింహ

వేసవి వేళ హాయి హాయిగా...

హైదరాబాద్‌కు మూడు రాజధాని ఏసీ బస్సులు



సత్తుపల్లి బస్టాండ్‌ను తనిఖీ చేస్తున్న డీఆర్ఎం మల్లయ్య

సత్తుపల్లి, మే 8 (ఆంధ్రజ్యోతి): ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ఈ వేసవిలో సత్తుపల్లి నుంచి హైదరాబాద్ వరకు పగలు కూడా మూడు రాజధాని ఏసీ బస్సులు నడిపిస్తున్నట్టు ఆర్టీసీ ఖమ్మం రీజినల్ డిప్యూటీ ఆర్ఎం మల్లయ్య తెలిపారు. గురువారం ఆయన సత్తుపల్లి ఆర్టీసీ డిపో పరిధిలోని కల్లూరు, వీఎం.బంజర, సత్తుపల్లి, మందలపల్లి, అశ్వారావుపేట బస్టాండ్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయం 10గంటలకు బీహెచ్ఈఎల్, 11.30కు, మధ్యాహ్నం 1.30గం.కు ఎంజీబీఎస్ వరకు రాజధాని ఏసీ సర్వీసులు నడిపిస్తున్నామని, ప్రయాణికులు సద్వినియోగం చేసుకుని డిపో అభివృద్ధికి సహకరించాలని కోరారు. వేసవి దృష్ట్యా బస్టాండ్లలో చల్లని తాగునీరు ఏర్పాటు చేశామని, సత్తుపల్లి బస్టాండ్‌లో అన్నపురెడ్డిపల్లి, పాల్వంచ, కొత్తగూడెం వెళ్లే ప్రయాణికులకు అదనపు ప్లాట్‌ఫాంతో పాటు రేకుల షెడ్‌ను ఇటీవలే నిర్మించామన్నారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ యూ.రాజ్యలక్ష్మి, అసిస్టెంట్ మేనేజర్ పీ.విజయశ్రీ, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ సిలివేరు సాహితీ, వీబీవో కిన్నెర ఆనందరావు పాల్గొన్నారు.

గాలివానతో ఆగమాగం

- పలుచోట్ల నీటిపాలైన ధాన్యం రాశులు
- తోటల్లో నేలరాలిన మామిడి
- పిడుగుపాట్లతో జనం బెంబేలు
- నేలకూలిన వృక్షాలు.. విద్యుత్ సరఫరాకు అంతరాయం
- అకాల వర్షాలతో విలపిస్తున్నరైతులు
- తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని విజ్ఞప్తి



ఏన్కూరులో తడిసిన వరి ధాన్యం

కొత్తగూడెం/భద్రాచలం/బూర్గంపాడు/జూలూరుపాడు/ఎర్రుపాలెం/ ఏన్కూరు/సత్తుపల్లి రూరల్, మే 8 (ఆంధ్రజ్యోతి): అకాల వర్షాలు ఉమ్మడి జిల్లాను వదలి పెట్టడం లేదు. గత నెల రోజులుగా గాలివాన తరుచూ తన ప్రతాపం చూపిస్తుండటంతో అన్నదాతలు ఆగమాగం అవుతున్నారు. ధాన్యం రాశులు నీటిపాలవుతుండగా, మామిడి నేలరాలి తీవ్ర నష్టాలను మిగిలిస్తోంది. అకాల వర్షాలకు వడ్లు అమ్ముకునేందుకు రైతులు నానా అగచాట్లు పడుతున్నారు. గురువారం సాయంత్రం అటు భద్రాద్రి, ఇటు ఖమ్మం జిల్లాలో పలుచోట్ల అకాలవర్షాలు కురిశాయి. గాలిదుమారం అతలాకుతలం చేసింది.



గుంటుపల్లి గోపవరంలో నేలరాలిన మామిడి

భద్రాద్రి జిల్లాలోని పలు మండలాల్లో భారీ వర్షం కారణంగా వరి కల్లాల్లో ఉన్న ధాన్యం నీట మునిగి రైతులు ఇబ్బందులకు గురయ్యారు. భద్రాచలం, బూర్గంపాడు ఏరియాల్లో పిడుగుపాటు వల్ల ప్రజలు ఆందోళనకు గురయ్యారు. భద్రాచలంతోపాటు బూర్గంపాడు మండలంలోని ఇరువెండి, సారపాక రహదారుల మధ్య గాలిదుమారం కారణంగా చెట్లు విరిగిపడటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దుమ్ముగూడెం మండలంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. జూలూరుపాడు, బూర్గంపాడు, లక్ష్మీదేవిపల్లి, కొత్తగూడెం, సుజాతనగర్, పాల్వంచ, చుంచుపల్లి, టేకులపల్లి, ఇల్లెందు మండలాల్లో వచ్చి గాలి దుమారం వల్ల మామిడి కాయలు రాలిపోగా వరి, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వరి తడిసింది. వర్షంలోనే రైతులు పంటలను కాపాడుకునేందుకు టార్పాలిన్స్ కప్పే పనిలో నిమగ్నమయ్యారు. అకాల వర్షం కారణంగా అపార నష్టం సంభవించింది. ఉదయం నుంచి ఎండ తీవ్రతతో అల్లాడిపోయిన ప్రజానీకానికి సాయంత్రం కురిసిన భారీ వర్షం కారణంగా వాతావరణం చల్లబడింది.

పిడుగుపాటుతో భయభ్రాంతులు

భద్రాచలం, బూర్గంపాడు మండలాల పరిధిలో గురువారం ఈదురు గాలులతో (మిగతా 6వ పేజీలో)



12 నుంచి వ్యవసాయ మార్కెట్‌కు వేసవి సెలవులు

ఖమ్మం మార్కెట్, మే 8 (ఆంధ్రజ్యోతి): నగరంలోని వ్యవసాయ మార్కెట్‌కు ఈనెల 12 నుంచి జూన్ 6 వరకు వరుసగా 26 రోజులు 'వేసవి' సెలవులు ప్రకటిస్తున్నట్లు మార్కెట్ కమిటీ ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. మార్కెట్‌లో అధిక ఉష్ణోగ్రతల కారణంగా వడదెబ్బతో పాటు ఇతర అనారోగ్య సమస్యలు ఎదురవుతున్న దరిమిలా ప్రతి సంవత్సరం వలె ఈ ఏడాది కూడా ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, కార్మికుల విజ్ఞప్తి మేరకు సెలవులు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. మార్కెట్‌లో తిరిగి జూన్ 7న శనివారం నుంచి యధావిధిగా క్రయ, విక్రయాలు ఉంటాయని ఆయన తెలిపారు.

చూచు వారలకు
చూడ ముచ్చటగ...

- వాల్మీకి వేంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణలో ఘనంగా సామూహిక వివాహాలు
- మూడుముళ్ల బంధంతో ఒక్కటైన 25 జంటలు

లక్ష్మీదేవిపల్లి, మే 8 (ఆంధ్రజ్యోతి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలంలోని హేమచంద్రాపురంలోని వాల్మీకి వేంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణలో గురువారం ఉచితంగా సామూహిక వివాహాలు ఘనంగా జరిగాయి. వికాస తరంగిణి, కొండపల్లి సాయిగోపాల్ దంపతుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. 25 జంటలు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో ఒక్కటయ్యారు. నూతన దంపతులకు మంగళ సూత్రాలు, మెట్టెలు, పట్టువస్త్రాలను నిర్వాహకులు అందజేశారు. నూతన



లక్ష్మీదేవిపల్లి హేమచంద్రాపురంలో సామూహిక వివాహాలు

వధువరులను పట్టణంలోని పలువురు ప్రముఖులు ఆశీర్వాదాలు అందించారు. ఈ కార్యక్రమానికి ముందుగా మహిళల కోలాట నృత్యాలు అలరించాయి. అనంతరం సహపంక్తి భోజనాలు ఏర్పాటుచేశారు. ఈ వివాహ వేడుకల్లో చిన్నజీయర్‌స్వామి వికాస తరంగిణి చీఫ్ కో ఆర్డినేటర్ గుంటూరు రమాదేవి, కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ (చిన్ని), నాగ సీతారాములు, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, మాజీ మునిసిపల్ ఛైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, ఎల్దండి పూర్ణ చందర్‌రావు, మాచవరపు కోటేశ్వరరావు, వైద్యులు నాగరాజు, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రేపు టీజీ ఆర్‌జేసీ
ప్రవేశ పరీక్ష

పరీక్ష కేంద్రాల వద్ద ఆంక్షలు

ఖమ్మం ఖానాపురం హవేలి, మే 8 (ఆంధ్రజ్యోతి): టీజీఆర్‌జేసీ ప్రవేశ పరీక్ష ఈనెల 10న నిర్వహిస్తున్నట్టు తెలంగాణ గురుకుల కళాశాలల జిల్లా కోఆర్డినేటర్ బి.రమ తెలిపారు. హాల్ టికెట్లను ఆన్‌లైన్ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని తెలిపారు. మొత్తం 27 పరీక్షా కేంద్రాల్లో 6,967మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని, పరీక్షలు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. రాష్ట్ర గురుకుల కళాశాలల్లో ఇంటర్ మొదటి సంవత్సరం ఇంగ్లిష్ మీడియం ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ గ్రూపులలో చేరుటకు ఈ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 8008118813 నెంబరును సంప్రదించాలని తెలిపారు.

పరీక్షా కేంద్రాల వద్ద 163 బీఎన్ఎస్ఎస్ యాక్ట్

టీజీఆర్‌జేసీ ప్రవేశ పరీక్షా కేంద్రాల వద్ద 163 బీఎన్ఎస్ఎస్ యాక్ట్ అమలులో ఉంటుందని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గురువారం ప్రకటనలో తెలిపారు. పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరంలోని నెట్, జిరాక్స్ సెంటర్లు స్టేషనరీ షాపులు మూసివేయాలని తెలిపారు.

గాలివానతో ఆగమాగం


పాపకొల్లు కొనుగోలు కేంద్రంలో ధాన్యం రాశులపై పరదాలు కప్పిన రైతులు

(5వ పేజీ తరువాయి)

కూడిన భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి భానుడి భగభగతో అల్లాడిన ప్రజలు సాయంత్రం సమయానికి వాతావరణం చల్లపడడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఈదురు గాలులతో భారీ వర్షం కురవడంతో విద్యుత్ సరాఫరాకు అంతరాయం ఏర్పడింది. అకాలవర్షం కురవడంతో బూర్గంపాడు మండల పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండా రైతులు నానా ఇబ్బందులు పడ్డారు. బూర్గంపాడు మండల పరిధిలోని సారపాక, తాళ్లగొమ్మూరు, ఇరవెండి గ్రామాలలో ఖాళీస్థలంలో ఉన్న చెట్లపై పిడుగు పడింది. అలాగే భద్రాచలం పట్టణంలోని రాజరాజేశ్వర గుడి సమీపంలోని ఓ ఇంట్లో ఉన్న కొబ్బరిచెట్టుపై పిడుగుపడి పూర్తిగా కాలిపోయింది.

రహదారులపై వరదనీరు

జూలూరుపాడు(ఆంధ్రజ్యోతి): జూలూరుపాడు మండలంలో గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. వాతావరణం చల్లబడి ఈదురుగాలులతో పాటు ఉరుములతో గంటకు పైగా భారీ వర్షం పడింది. దీంతో రైతులు ధాన్యం, మిరప తడవకుండా కాపాడుకునేందుకు పరుగులు తీశారు. పాపకొల్లులో ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు ధాన్యంపై పరదాలు కప్పినప్పటికీ కొంత తడిసింది. భారీ వర్షంతో రహదారులపై వరదనీరు చేరింది. జూలూరుపాడు, వెంగన్నపాలెం, పాపకొల్లు, పడమటనర్సాపురం, మాచినేనిపేటతండా, కొమ్ముగూడెం, కాకర్ల, కరివారిగూడెం, అనంతారం తదితర గ్రామాలలో వర్షం కురిసింది.


కల్లాల్లో నిలువ నీటిని తొలిగిస్తున్న రైతులు

నేలపాలైన మామిడి

ఎర్రుపాలెం (ఆంధ్రజ్యోతి): ఈదురుగాలులతో కూడిన వర్షం గురువారం ఎర్రుపాలెం మండలంలో బీభత్సం సృష్టించింది. ఉరుములు, మెరుపులతో కూడిన అకాలవర్షం భయపెట్టింది. గాలివానకు మామిడిపండ్లు నేలరాలింది. గుంటుపల్లి గోపవరం గ్రామంలో మండడపు సత్యనారాయణ అనే రైతుకు చెందిన 12ఎకరాల మామిడితోటలో మామిడికాయలు గాలికి పూర్తిగా రాలిపోయాయి. గ్రామాల్లో ప్రధాన రహదారులకు ఇరువైపులా ఉన్న చెట్లు రోడ్డుకు అడ్డంగా నేలకొరిగాయి. కొన్ని గ్రామాల్లో కల్లాల్లో ఆరబోసిన వరి, మొక్కజొన్న ధాన్యం తడిచిపోయాయి. గాలులకు అక్కడక్కడ విద్యుత్‌స్థంభాలు నేలకొరిగి విద్యుత్ తీగలు తెగిపోవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది.

నీటిపాలైన ధాన్యం

ఏన్కూరు (ఆంధ్రజ్యోతి): ఈదురుగాలుతో కూడిన వర్షంతో ఏన్కూరు, టీఎల్‌పేట, గార్లవొడ్డు, నాచారం, తిమ్మరావుపేట, రాయమాదారం, జన్నారం, నూకాలంపాడు, అరికాయలపాడు గ్రామాల్లోని కల్లాల్లో ఆరబోసిన ధాన్యం తడిచింది. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేయకపోవడంతో రాశులు పూర్తిగా తడిసిపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తడిసిన ధాన్యాన్ని బేషరతుగా ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

పిడుగుపాటుకు పిట్టగోడ ధ్వంసం

సత్తుపల్లి రూరల్ (ఆంధ్రజ్యోతి): పిడుగుపడి పిట్టగోడ స్వల్పంగా ధ్వంసమైన సంఘటన సత్తుపల్లి పట్టణంలో చోటుచేసుకుంది. గురువారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం గంటపాటు కురిసింది. బైపాస్ రోడ్‌లోని మారుతి బంగారు వీధిలోని రతన్‌శరత్‌కు చెందిన ఇంటిపైన పిట్టగోడపై పిడుగు పడింది. ఈ ప్రమాదంలో పిట్టగోడ స్వల్పంగా ధ్వంసమైంది. ప్రాణనష్టం గానీ, ఏ విధమైన ఆస్తినష్టం వాటిల్లలేదు.


ఇరవెండిలో పిడుగుపాటుకు దగ్ధమవుతున్న చెట్టు

ఉత్సాహంగా బహిరంగ సభ


గిరిజనులతో జతకట్టిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు


పట్టాలు అందిస్తున్న మంత్రి దామోదర్ రాజనర్సింహా

రఘునాథపాలెం, మే 8 (ఆంధ్రజ్యోతి): రఘునాథపాలెం మండలం బాలపేట జంక్షన్ దగ్గర గురువారం నిర్వహించిన ప్రభుత్వ మెడికల్ కాలేజీ శంకుస్థాపన బహిరంగ సభ ఉత్సాహంగా జరిగింది. ఖమ్మం నియోజకవర్గంతోపాటుగా జిల్లా నలుమూలల నుంచి ప్రజలు, వైద్య విద్యార్థులు స్వచ్ఛందంగా హాజరయ్యారు. బహిరంగ సభ ప్రారంభానికి ముందే సభాస్థలికి చేరుకున్న రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గిరిజనులతో కలిసి నృత్యం చేసి వారిని ఉత్సహపరిచారు.

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహా, పొంగులేటి శ్రీనివాసరెడ్డి వేర్వేరు విషయాలపై మాట్లాడుకున్నారు. ఓ సందర్భంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పిన విషయానికి మంత్రులు రాజనర్సింహా, పొంగులేటి శ్రీనివాసరెడ్డి పైకి నవ్వుతూ సంతోషం పంచుకున్నారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సభ ప్రారంభం సమయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి దామోదర్ రాజనర్సిహాను వేర్వేరుగా శాలువాలతో సత్కరించారు. ఖమ్మంలో నర్సింగ్ కాలేజీ కావాలని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పట్టుబట్టి మరీ వైద్యఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా వైద్యశాఖ ప్రిన్స్‌పుల్ సెక్రటరీ క్రిష్టోఫర్‌తో మాట్లాడి సభా వేదికపైనే ప్రకటించడంతో సభలో చప్పట్లు మోతమోగాయి.

వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూ.. నర్సింగ్ కాలేజీతోపాటుగా మిడ్‌వైఫరీ కాలేజీని కూడా మంజూరు చేస్తున్నట్లు ప్రకటించడంతో నర్సింగ్ ఉద్యోగులు ఆనందంతో కేకలు వేశారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీకి భూములు అందించిన నిర్వాసితులకు రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచనలతో ఇతర ప్రదేశంలో కేటాయించిన భూ పట్టాలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు పొంగులేటి, దామోదర్ రాజనర్సింహా, ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ వారికి అందించారు. ఖమ్మం ఏఎంసీ మాజీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్ ఆధ్వర్యంలో బాలపేట, బల్లేపల్లి నుంచి భారీగా ప్రజలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భూక్య బాషానాయక్, గొడుగు నాగయ్య, మందనపు భాస్కర్ రావు, వరకాల బాబు, వరకాల ప్రసాద్, వాంకుడోత్ దీప్లానాయక్, ఆత్మ కమిటీ చైర్మన్ దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు, గుడిపూడి రామారావు, బోయిన వెంకటనర్సయ్య, అర్వికట్ల ప్రేమ్ కుమార్, బండి నాగేశ్వరరావు, చల్లగుండ్ల శ్రీనివాసరావు, దుంపటి నగేశ్, లక్ష్మణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నిర్దేశిత లక్ష్యాలను అధిగమించాలి

ఇల్లెందు టౌన్, మే 8 (ఆంధ్రజ్యోతి): సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించేందుకు ప్రణాళిక బద్ధంగా పని చేయాలని సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్టు అండ్ ప్లానింగ్) కె.వెంకటేశ్వర్లు సూచించారు. గురువారం ఇల్లెందు ఏరియాలోని కోయగూడెం, జేకే5 ఓసీలో పర్యటించారు. పని స్థలాలను సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. రోజువారి బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబీ బ్లాస్టింగ్, లోడింగ్ పనులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బొగ్గు ఉత్పత్తి, రవాణాకు ఎటువంటి ఆటంకాలు కలగకుండ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. సింగరేణి యాజమాన్యం నిర్దేశించిన వార్షిక లక్ష్యాన్ని అధిగమించేందుకు ప్రతి ఒక్కరు తమవంతు కృషి చేయాలని కోరారు. ఆయన వెంట ఏరియా జీఎం వి. కృష్ణయ్య, కేటీసీపీవో గోవిందరావు, జేకేఓసీ ప్రాజెక్టు ఆఫీసర్ ఎ. కృష్ణమోహన్, డీజీఎం సివిల్ రవికుమార్, మేనేజర్ పూర్ణచందర్‌రావు, పి.శ్రీనివాస్, శివశంకర్, రామదాసు, నాగేశ్వరరావు, అంజిరెడ్డి, పి.అజయ్ తదితరులు ఉన్నారు.

న్యాయమూర్తికి రామయ్య తలంబ్రాలు


తలంబ్రాలను అందజేస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు

భద్రాచలం, మే 8 (ఆంధ్రజ్యోతి): భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోట దేవదానం ఆధ్వర్యంలో అసోసియేషన్ సభ్యులు గురువారం హైకోర్టు న్యాయమూర్తి భీమపాక నగేష్‌ను భద్రాచలంలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భద్రాద్రి రామయ్య కల్యాణ తలంబ్రాలను అందజేశారు. ఆయనను కలిసిన వారిలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూసల శ్రీనివాసచారి, న్యాయవాదులు విద్యాసాగర్, పులుసు తరుణీ, గౌతమ్, రామకృష్ణ, సురేష్, తదితరులు ఉన్నారు.


మంత్రి పొంగులేటి దంపతులకు ఆశీర్వచనం పలుకుతున్న వేదపండితులు

రామయ్య సన్నిధిలో మంత్రి పొంగులేటి దంపతులు

భద్రాచలం, బూర్గంపాడు, మే 8 (ఆంధ్రజ్యోతి): భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారిని గురువారం రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దంపతుల వివాహ వార్షికోత్సవం కావడంతో వారు సుప్రభాత సమయాన రామయ్యను దర్శించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు వారికి సంప్రదాయబద్ధంగా స్వాగతం పలకగా ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం వేద పండితుల ఆశీర్వచనం పలికారు. అనంతరం దేవస్థానం ఈవో ఎల్ రమాదేవి దేవస్థానం తరఫున శాలువా, జ్ఞాపిక స్వామివారి ప్రసాదాన్ని ఆందజేశారు. ఈ క్రమంలో దేవస్థానం వైదిక సిబ్బంది ఆలయ ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం బూర్గంపాడు మండల పరిధిలోని సారపాక ఐటీసీ గెస్ట్ హౌజ్‌కు చేరుకున్న మంత్రి పొంగులేటి దంపతుల చేత పార్టీ నాయకులు, కార్యకర్తలు వారి వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. పొంగులేటి దంపతులకు భద్రాచలం, పినపాక శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, డీసీసీబీ డైరెక్టర్ తూశ్లూరి బ్రహ్మయ్య, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో భద్రాచలం ఆర్డీవో దామోదర్‌రావు, దేవస్థానం ఈవో రమాదేవి, స్థానచార్యులు కేఈ స్థలశాయి, ప్రధాన అర్చకులు విజయరాఘవన్, కోటి రామ స్వరూప్ రాఘవచార్య, వైదిక పరిపాలన సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలు

(5వ పేజీ తరువాయి)

సునీల్‌దత్, అదనపు కలెక్టర్‌లు శ్రీజ, శ్రీనివాసరెడ్డి, మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహర, డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, వైద్యారోగ్యశాఖ సంచాలకుడు నరేంద్రకుమార్, టీజీ ఎంఐడీసీ ఎండీ ఫణీందర్‌రెడ్డి, వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరరావు, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి కళావతిబాయి తదితరులు పాల్గొన్నారు.

నర్సింగ్ కళాశాల, ఆర్గాన్ రిట్రీవల్ సెంటర్: వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి రాజనర్సింహ



ఖమ్మం జిల్లాలో వైద్య, ఆరోగ్య శాఖ సమస్యల పరిష్కారానికి ఆ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పలు వరాలు ప్రకటించారు. ఖమ్మంలో కొత్త నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలో రూ.450 కోట్లతో 90 ట్రామా సెంటర్లు ఏర్పాటు చేయబోతున్నామని, ఖమ్మంలోనూ ట్రామా సెంటర్ ఏర్పాటువుతుందని ప్రకటించారు. వరంగల్, ఖమ్మం, కరీంనగర్ ప్రజలు వైద్యసేవలకు హైదరాబాద్‌పై ఆధారపడకుండా స్థానికంగానే సూపర్‌స్పెషాలిటీ సదుపాయాలు సమకూర్చుతామన్నారు. ఈ లక్ష్యంతోనే ప్రపంచబ్యాంకు మంజూరు చేసిన రూ.4,100కోట్ల నిధుల నుంచి రూ.37కోట్లతో వరంగల్‌కు రీజనల్ క్యాన్సర్ సెంటర్, ఖమ్మం జిల్లాకు ఆర్గాన్ రిట్రీవల్ సెంటర్ మంజూరు చేయబోతున్నామన్నారు. ఆదివాసీ ఏజెన్సీ మండలాల్లో రెండు అంబులెన్సులు ఏర్పాటు చేస్తున్నామని, ఖమ్మంలో నర్సింగ్ కళాశాల మంజూరుకు చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. ఈ కాలేజీలోనే మిడ్‌వైఫరీ కోర్సులు అందిస్తామని ప్రకటించారు.

పేదలకు సూపర్‌స్పెషాలిటీ వైద్యం: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు సూపర్‌స్పెషాలిటీ వైద్యం అందించే లక్ష్యంతో పనిచేస్తోందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మెడికల్ కళాశాల శంకుస్థాపన సభకు అధ్యక్షత వహించిన మంత్రి తుమ్మల మాట్లాడుతూ రాష్ట్రంలో విద్య, వైద్యరంగ అభివృద్ధికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రపంచంతో పోటీ పడేలా యువతను తయారు చేస్తోందని, ఇందుకోసం మానవ వనరులను అన్ని విధాలా అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అనేక ఆర్థిక ఇబ్బందులు ఉన్నా మెడికల్, నర్సింగ్ కళాశాలకు నిధులు ఇచ్చి శాశ్వత భవనాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఖమ్మంలో మెడికల్ కళాశాల నిర్మిస్తున్నందున ఇక్కడ నర్సింగ్ కళాశాల మంజూరు చేయాలని కోరారు. గ్రీన్ ఫీల్డ్ హైవే పక్కన వైద్యకళాశాల నిర్మాణం ద్వారా అందరికీ అందుబాటులో ఉంటుందన్నారు.

ఖమ్మానికి మణిహారం వైద్యకళాశాల: రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి



ఖమ్మానికి మణిహారంలా ప్రభుత్వ వైద్యకళాశాల ఏర్పాటవుతోందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మెడికల్ కళాశాల శంకుస్థాపన సభలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ రూ.130కోట్లతో నిర్మిస్తున్న ఈ కళాశాలతో పేదలకు మరింత మెరుగైన వైద్యం అందబోతోందన్నారు. గత ప్రభుత్వం వైద్యకళాశాలలన్నింటినీ మొండిగోడలతో అసంపూర్తిగా వదిలేసిందని, రూ.8లక్షల 19వేల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని ఆర్థికంగా సంక్షోభలోకి నెట్టిందన్నారు. కాళేశ్వరం వంటి ప్రాజెక్టులు కట్టి నిధులు దుబారా చేసిందని ఆరోపించారు. ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ మెడికల్ కళాశాల కోసం పేద రైతులు ఎందరో భూములు ఇచ్చారని వారికి ప్రత్యామ్నాయంగా మరోచోట భూములు ఇచ్చామన్నారు.

ఆస్పత్రి సందర్శన.. కలెక్టరేట్‌లో సమీక్ష..

ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజీకి అనుసంధానంగా ఉన్న ఖమ్మం జిల్లా ఆస్పత్రిని గురువారం మంత్రుల బృందం సందర్శించింది. ఆస్పత్రిలో అన్ని వార్డులను మంత్రులు తిలకించారు. వైద్యసేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఖమ్మం సమీకృత కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ పేదలకు మెరుగైన సేవలందించేందుకు మెడికల్ కళాశాలకు అవసరమైన ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ జిల్లాలో జనాభా అవసరానికి అనుగుణంగా పీహెచ్‌సీలు, సబ్‌సెంటర్లు, బస్తీ దవాఖానాలు, అదనపు భవనాలు, జిల్లా మెడికల్ కాలేజీకి అవసరమైన అధునాతన పరికరాలు, ఆస్పత్రిని 600 పడకలకు విస్తరణకు అవసరమైన ప్రతిపాదనలు పంపాలని కోరారు. మెడికల్ కళాశాలకు బస్సులు కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ జిల్లా ఆరోగ్యశాఖ అభివృద్ధికి, మెడికల్ కళాశాల అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలు పరిశీలించి సత్వరం మంజూరు చేయాలని, పేదలకు మరుగైన వైద్యసేవలు అందించేందుకు అందరు సమిష్టిగా కృషిచేయాల్సిన అవసరం ఉందన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రులపై విశ్వాసం కల్పించాలి

వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి రాజనర్సింహ


వైద్య విద్యార్థులతో మాట్లాడుతున్న మంత్రి

ఖమ్మం కలెక్టరేట్, మే 8 (ఆంధ్రజ్యోతి): సర్కారు దవాఖానాకు వచ్చే నిరుపేదలకు హెల్ప్‌డెస్క్, రిసెప్షన్, తాగు నీరు, కూర్చునేందుకు బల్లలు అందుబాటులో ఉంచాలని, వారి ఆరోగ్య సమస్యలను వైద్యులు సవివరంగా తెలుసుకుని పూర్తి విశ్వాసాన్ని కల్పించాలని, తద్వారా ప్రభుత్వ ఆస్పత్రులకు బ్రాండింగ్ కల్పించాలని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వైద్యులకు సూచించారు. జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. అంతకు ముందు రఘునాథపాలెంలో ఖమ్మం జిల్లా మెడికల్ ఆస్పత్రి నూతన భవన సముదాయం శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.

జిల్లాలో వైద్యశాఖ చేపట్టిన కార్యక్రమాలు, ప్రస్తుతం అందుతున్న సేవలు తదితర అంశాలపై ఆయన గంటన్నర సేపు సమీక్షించారు. ప్రస్తుతం జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో అమలుచేస్తున్న కార్యక్రమాలు, కావాల్సిన సిబ్బంది, భౌతిక అవసరాలు, పరికరాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఉన్న సదుపాయాలు, సౌకర్యాలు, ఇంకా కావాల్సిన వాటిపై సమీక్షించారు. మెడికల్ కళాశాల విద్యార్థులతో కూడా మాట్లాడి సదుపాయాలున్నాయా..? బోధన సిబ్బంది ఉన్నారా..? హాస్టల్ వసతి ఎలా ఉంది అంటూ ప్రశ్నించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖకు కావాల్సిన అవసరాలపై, పనితీరును పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించగా, మంత్రి రాజనర్సింహ మాట్లాడుతూ జిల్లాలో జనాభా ఆధారంగా అవసరమైన కొత్త పీహెచ్‌సీలు, సబ్ సెంటర్లు, బస్తీ దవాఖానాలు, ఆస్పత్రి భవనాలు, కూలిపోయే స్థితిలో ఉన్న పీహెచ్‌సీలు, సబ్ సెంటర్ల ప్రతిపాదనలు పంపించాలని అన్నారు. జిల్లా ఆస్పత్రిలో హెల్ప్ డెస్క్, రిసెప్షన్, ఆర్వో ప్లాంట్ ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. జనరల్ ఆస్పత్రికి అవసరమైన వైద్య పరికరాలు తప్పనిసరిగా ఉండాలని, ఉమ్మడి జిల్లాల ఆస్పత్రులకు తప్పనిసరిగా ఎంఆర్ఐ ఉండాలని అన్నారు. అప్‌గ్రేడ్ చేసిన ఆస్పత్రుల్లో అవసరమైన అన్ని వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామన్నారు. అవసరమైన సిబ్బంది మంజూరు ప్రతిపాదనలు అందించాలనిసూచించారు.

షెడ్యూల్డ్ ట్రైబ్ ఏరియాలో 2 అంబులెన్స్ సౌకర్యాలు ఉండేలా చూడాలని అన్నారు. సబ్ సెంటర్ నుంచి పీహెచ్‌సీకి ఎంత సమయంలో చేరుకుంటున్నామో పరిశీలించి నివేదిక అందిస్తే, దాని ప్రకారం అంబులెన్స్‌లను మంజూరు చేస్తామని అన్నారు. మొబైల్ ఎన్సీడీ సెంటర్‌లను మంజూరు చేస్తామన్నారు. సీజనల్ వ్యాధుల నివారణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఖమ్మం వైద్య కళాశాలలో ఉన్న 100 సీట్లను 150వరకు పెంచుకునేందుకు, అనుబంధంగా ఉన్న ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిని 600 పడకలకు విస్తరణ దిశగా చర్యలు తీసుకోవాలని, జనరల్ ఆస్పత్రి వద్ద అందుబాటులో ఉన్న స్థలం, ఆస్పత్రి ఓపీ, ఐపీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆర్గాన్ రిట్రీవల్ సెంటర్ ఖమ్మంలో ఏర్పాటు చేస్తామని అన్నారు. వాస్కులర్ సెంటర్‌కు కావలసిన అదనపు సౌకర్యాలు మంజూరు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. డయాలసిస్ సౌకర్యాన్ని మరింత విస్తరించాలని అన్నారు.

అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు ఇవ్వండి

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క


ముగ్గురు మంత్రుల ముచ్చట్లు

ఖమ్మం కలెక్టరేట్, (ఆంధ్రజ్యోతి): ఖమ్మం జిల్లా కేంద్రంలోని జనరల్ ఆస్పత్రి అభివృద్ధి పనుల ప్రతిపాదనలు సమర్పించాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సూచించారు. గురువారం ఆయన జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్య, ఆరోగ్యశాఖ పనితీరుపై రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, హెల్త్ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టినా, కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్‌దత్, సత్తుపల్లి, వైరా ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, రాందాస్ నాయక్‌లతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆస్పత్రికి అవసరమైన ప్రతిపాదనలు, వైద్య కళాశాలలో విద్యార్థులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్ల ప్రతిపాదనలను పూర్తిస్థాయిలో తయారు చేసి అందించాలని కలెక్టర్‌ను ఆదేశించారు.

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి చేసిన సమీక్ష అనుగుణంగా నివేదికలు పంపాలని జిల్లా అధికారులకు సూచించారు. వైద్య శాఖ మరింత సమర్థవంతంగా పని చేయాలని, పేద ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు.
- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి వద్ద అదనపు ఫ్లోర్ నిర్మాణానికి రూ.12 కోట్లు, టాయిలెట్ బ్లాక్ నిర్మాణానికి కోటి రూపాయల అంచనాలతో ప్రతిపాదనలు సమర్పించామని అన్నారు. వైద్య కళాశాల వద్ద బాయ్స్ హాస్టల్, కాంపౌండ్ వాల్, అంతర్గత రోడ్లు, 2 బస్సులు, రెండు 108 సర్వీసులు, 4 పీహెచ్‌సీల వద్ద 102 సర్వీస్‌ల అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు. 12 సబ్ సెంటర్ భవనాల పునఃనిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించాలని కోరారు. ఖమ్మం జిల్లాలో అత్యవసరంగా ఎంపీహెచ్‌ఏ (ఎం)లు, రేడియాలజిస్ట్, ఫార్మాసిస్టు, గైనకాలజిస్ట్ అవసరం ఉందని అన్నారు. ఖమ్మం జిల్లాలో మూడు కొత్త బస్తీ దవాఖానా అవసరం ఉందని అన్నారు. నర్సింగ్ కళాశాల విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని అన్నారు.

ఈ సమావేశంలో సీపీ సునీల్ దత్, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, మునిసిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి.శ్రీజ, పి.శ్రీనివాస్‌రెడ్డి, డీఎఫ్‌వో సిద్దార్థ్ విక్రమ్ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి ఏ.పద్మశ్రీ, రెవెన్యూ డివిజన్ అధికారులు నర్సింహారావు, రాజేందర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్. బి.కళావతిబాయి, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరరావు, జిల్లా ఆస్పత్రిసూపరింటెండెంట్ డాక్టర్.కిరణ్‌కుమార్, డీసీహెచ్‌ఎస్ డాక్టర్ రాజశేఖర్, వైద్యాధికారులు, వైద్య కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు, అధికారులు పాల్గొన్నారు.

ఆస్పత్రిలో బాగా చూస్తున్నారా...?

- రోగులను ప్రశ్నించిన మంత్రి రాజనర్సింహ
- భట్టి, తుమ్మలతో కలిసి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో తనిఖీ

ఖమ్మం కలెక్టరేట్, మే 8 (ఆంధ్రజ్యోతి): 'ఏమ్మా... ఆస్పత్రిలో బాగా చూస్తున్నారా... డాక్టర్లు సమయానికి వస్తున్నారా... ఎక్కడి నుంచి వచ్చారు... భోజనం బావుంటుందా...?' అంటూ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులను అడిగి తెలుసుకున్నారు. గురువారం ఖమ్మంలోని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, హెల్త్ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టీనా, కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్‌తో కలిసి తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, దామోదర రాజనర్సింహ సూచించారు. తొలుతవారు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో రిసెప్షన్, హెల్ప్ డెస్క్, ఓల్డేజ్ క్లీనిక్, ఐసీయూ, ఫార్మా విభాగం, ఫిమేల్ వార్డు, ల్యాబ్‌లను డిప్యూటీ సీఎం, మంత్రుల బృందం పరిశీలించారు. ఆస్పత్రిలో అందుబాటులో ఉన్న మందుల నిల్వపై బోర్డును పరిశీలించారు. రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయా, ఎమర్జెన్సీ మందుల వివరాలను తెలుసుకున్నారు.

రోగులతో మాట్లాడుతూ ఆస్పత్రిలో వైద్య సేవలు ఏ విధంగా ఉన్నాయి, పూర్తి స్థాయిలో మందులు ఇస్తున్నారా, ప్రైవేట్‌కు ఏమైనా రాస్తున్నారా వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో ఓపీ ఎంత ఉంటుంది..? ఏ రకమైన వ్యాధిగ్రస్తులు అధికంగా వస్తున్నారు వంటి వివరాలను ఆస్పత్రి సూపరింటెండెంట్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో అందిస్తున్న ఆహార నాణ్యతను మంత్రులు పరిశీలించారు. ల్యాబ్‌లలో ఎన్ని పరీక్షలు జరుగుతున్నాయి, ఫలితాలు ఇవ్వడానికి ఎంత సమయం పడుతుంది ఆరా తీశారు.


రోగితో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల

వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ సిబ్బంది తమ వేతనాలు రెగ్యులర్‌గా అందేలా చర్యలు చేపట్టాలని, సేవలను క్రమబద్ధీకరణ చేయాలని కోరుతూ, వైద్య ఆరోగ్య శాఖామంత్రికి వినతిపత్రం అందజేశారు. ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ పి.శ్రీజ, వైద్యశాఖ సంచాలకులు డాక్టర్ నరేంద్రకుమార్, టీజీఎంఐడీసీ ఎండీ ఫణీంధర్‌రెడ్డి, ఈఈ ఉమామహేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.కళావతిబాయి, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్, ఆర్ఎంవో డాక్టర్ బి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

భారత సైన్యం ధైర్యం
ప్రతి పౌరుడికి గర్వకారణం

» జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్

ఖమ్మం సంక్షేమ విభాగం, మే8(ఆంధ్రజ్యోతి): భారత సైన్యం చూపిన ధైర్యం దేశంలోని ప్రతి పౌరుడికి గర్వకారణంగా ఉందని, ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్న దానిని రాజకీయాలకు అతీతంగా ప్రతిఘటించాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. ఆపరేషన్ సింధూర్‌కు మద్దతుగా ఖమ్మంలో గురువారం సాయంత్రం జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుంచి అమరవీరుల స్థూపం వరకు ర్యాలీ చేపట్టారు. పెహల్గాంపై దాడికి పాకిస్తాన్‌కు భారత సైన్యం సరైన సమాధానం చెప్పిందన్నారు. ఉగ్రమూకలపై రుద్రతాండం చేయటంతో భారత్ సత్తా మరోసారి నిరూపణ జరిగిందన్నారు. పాకిస్తాన్‌లోని ప్రజలకు ఎటువంటి హాని జరగకుండా కేవలం ఉగ్రవాదులను లక్ష్యంగా దాడులు చేశారని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జైభారత్ వంటి నినాదాలు చేశారు. జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, మెక్కా శేఖర్‌గౌడ్, డిప్యూటీ మేయర్ పాతిమాజోహారా, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్‌చౌదరి పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

ఖమ్మం కలెక్టరేట్, మే 8 (ఆంధ్రజ్యోతి): భారత సైన్యానికి మద్దతుగా హైదరాబాద్ నాంపల్లి లో టీఎన్జీవో ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ర్యాలీలో ఖమ్మం జిల్లా నాయకులు పాల్గొన్నారు. టీఎన్జీవో భవన్ నుండి అమర వీరుల స్థూపం వరకు భారత్ సైనికుల కోసం జరిగిన సంఘీభావ ర్యాలీ లో పాల్గొన్న టీఎన్జీవో సెంట్రల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, కార్యదర్శి ముజీబ్‌ను జిల్లా టీఎన్జీవో అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాసరావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఖమ్మం జిల్లా తరుపున ర్యాలీ లో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రటరీ హరికృష్ణ కోణార్ మున్సిపల్ ఫోరం సభ్యులు బుర్రి వెంకటేశ్వర్లు, బుర్రి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్‌లో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న ఖమ్మం జిల్లా నాయకులు

ఆకాశాన్నంటుతున్న మామిడి ధరలు

» డజన్ మామిడి పండ్లు రూ. 500 విక్రయాలు
» సామాన్యుడికి అందుబాటులో లేని మామిడి పండ్లు

కొత్తగూడెం టౌన్, మే 8 (ఆంధ్రజ్యోతి) : వేసవి కాలంలో వచ్చే మధురమైన మామిడి పండ్ల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. మామిడి కాత ఈ ఏడాది భారీగా తగ్గిపోవడంతో కాయల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ప్రకృతి వైపరీత్యాల కారణంగా మామిడి పూత,కాత దశలోనే తగ్గిపోగ ఇటీవల వచ్చిన గులిదుమారాలకు, వర్షాలకు ఉన్న కాయలు నేలరాలిపోయాయి. దీంతో మామిడి ధరలు పైపైకి పెరగడంతో సామాన్యుడు మామిడి పండ్లను కొనుగోలు చేయలేని పరిస్థితి ఏర్పడింది. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో మామిడిపండ్ల విక్రయాలు మందకొడిగా సాగుతున్నాయి. డజన్ బంగినిపల్లి మామిడి పండ్లు రూ.400 నుంచి 500ల వరకు పలుకుతుండగా రసాలు మరింత పిరంగా ఉన్నాయి. పొరుగు రాష్ట్రమైన ఆంధ్ర ప్రాంతంలోని తిరువూరు, విస్సన్నపేట, నూజివీడు, జంగారెడ్డిగూడెంతోపాటు అశ్వారావుపేట, దమ్మపేట, సత్తుపల్లి, వేంసూరు ప్రాంతాల నుంచి కొత్తగూడెం పట్టణంలోని సింగరేణి ప్రధాన కార్యాలయం సమీపంలో పండ్లను విక్రయించేందుకు వస్తుంటారు. గతంలో పండ్ల కొనుగోళ్లు అధికంగా ఉండేవని కాయలు తగ్గి ధరలు పెరగడం వల్ల కొనుగోళ్లు తగ్గిపోయిందని చిరు వ్యాపారులు వాపోతున్నారు. ప్రధాన రహదారిపై తోపుడు పండ్లు, బుట్టల ద్వారా చిరువ్యాపారులు విక్రయాలు చేయడానికి ఇబ్బందులు పడుతున్నామని పేర్కొంటున్నారు. దూర ప్రాంతాల నుంచి పండ్లు తీసుకొచ్చిన కొనుగోలు దారులు లేకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నామని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విక్రయాలు జరిగే సమయంలో గాలిదుమారాలు, వర్షాల కారణంగా పండ్లను విక్రయించే పరిస్థితి లేకుండా పోతోంది.


మామిడి పండ్లను విక్రయిస్తున్న చిరువ్యాపారులు

పచ్చడి మామిడికాయలకు పెరిగిన డిమాండ్

మామిడి పచ్చడి పెట్టే సీజన్‌లో మామిడి కాయలకు మరింత డిమాండ్ పెరుగుతోంది. పచ్చడి పెట్టేందుకు అధికశాతం మంది ఆసక్తి చూపుతుండటంతో వాటి ధరలు సైతం అమాంతం పెరిగిపోయాయి. తోటలోనే కాత లేకపోవడం వల్ల మార్కెట్‌కు వచ్చిన కొద్ది పాటి మామిడికాయలకు విపరీతమైన ధర పలుకుతోంది. పచ్చడి మామిడికాయ గతంలో ఎన్నడూ లేని విధంగా ఒక్కొక్క కాయ రూ. 20 నుంచి రూ. 30 వరకు ధర పలుకుతుండటంతో సామాన్యుడు సైతం పచ్చడిమెతుకులు తినే పరిస్థితి లేని పరిస్థితి ఎదురవుతోంది. మామిడి పచ్చళ్లకు వినియోగించే నూనెల ధరలు సైతం భారీగానే ఉంటున్నాయి. ఈ ఏడాది పచ్చడి మామిడికాయలతో పాటు మామిడి పండ్ల ధరలు సైతం విపరీతంగా పెరగడం గమనార్హం.

'కిన్నెరసాని' స్లూయిస్‌ల లీకులు

» అరిగిన రబ్బర్ సీజ్‌లు
» వృథాగా పోతున్న నీరు
» జలశయంలో ప్రస్తుత నీటి మట్టం 396. 50 అడుగు

పాల్వంచ రూరల్, మే 8 (ఆంధ్రజ్యోతి): కిన్నెరసాని జలాశయం స్లూయిస్ (గేట్ల) నుంచి నీరు లీకులవుతున్నాయి. స్లూయిస్ అడుగు భాగంలోని రబ్బర్ సీజ్‌లు అరిగిపోవడం వల్ల ఈ సమస్య తలెత్తింది. జలాశయం నీటి మట్టం 383 అడుగుల వరకు తగ్గితే రబ్బర్ సీజ్‌ల మరమ్మతులు చేయడం సాధ్యమవుతుందని ప్రాజెక్టు అధికారులు సమాలోచనలు చేస్తున్నట్లు తెలిసింది.

పాల్వంచ మండలంలోని కిన్నెరసాని ప్రాజెక్టును 1966లో నిర్మించారు. తొలుత ఈ జలాశాయన్ని బహూళార్థకసార్థక ప్రాజెక్టుగా రూపొందించారు. ఈ ప్రాంతంలోని వ్యవసాయ రంగానికి సాగునీరు, పరిశ్రమలకు అనువుగా ప్రాజెక్టు నీటిని మళ్లించేందుకు అప్పటి ప్రభుత్వం జలవనరుల శాఖ నిపుణులు రూపకల్పన చేశారు. అనంతరం ఈ ప్రాజెక్టు బాగోగులను ఇరిగేషన్‌శాఖకు అప్పగించడం జరిగింది. ఈ నీటి ఆధారితపై 1971లో కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ ఓఅండ్ఎం ప్లాంట్‌ను నిర్మించి ఉత్పత్తిని ప్రారంభించారు. దశలవారీగా విద్యుత్ ఉత్పత్తి చేస్తూ 8వ దశ వరకు విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను నిర్మించారు. విద్యుత్ ఉత్పత్తికి ఈ ప్రాజెక్టు కీలక భూమికగా మారింది. రాష్ట్ర జెన్కో సంస్థ ఈ ప్రాజక్టును పూర్తిస్థాయిలో తమ ఆధీనంలోకి తీసుకుంది. విద్యుత్ ఉత్పత్తికి అవసరమయ్యే నీటిని పరిగణలోకి తీసుకుని మిగతా నీటిని సాగుభూములకు, పాల్వంచ, కొత్తగూడెం మునిసిపాలిటీ ప్రజల దాహార్తికి విడుదల చేస్తున్నారు.

జలాశయం సామర్థ్యం ఇది..

కిన్నెరసాని ప్రాజెక్టు 8.4 టీఎంసీ నీటిని నిల్వ చేసే సామర్థ్యం కలిగి ఉంది. ప్రాజెక్టుకు 13 స్లూయిస్ (గేట్లు)ను ఏర్పాటు చేశారు. ప్రతి యేటా తొలకరి నుంచి సెప్టెంబర్ వరకు ఎగువ ప్రాంతం నుంచి వచ్చే నీరు జలాశయానికి చేరుతోంది. 407 అడుగుల మేరకు నీటిని నిల్వ చేసి ఆ పై జలాలను స్లూయిస్ నుంచి దిగువ ప్రాంతాలకు విడుదల చేస్తుంటారు. జలాశయంలో ఉన్న మిగతా నీటిని విద్యుత్ ఉత్పత్తి వినియోగానికి నిరంతరంగా వినియోగిస్తున్నారు. అదేవిధంగా ఈ ప్రాంతంలోని 10వేల ఎకరాల సాగునీటికి ఒక టీఎంసీ వాటర్‌ను కేటాయించారు. 0.5 టీఎంసీ నీటిని తాగునీటికి జలాశయం ద్వారా సరఫరా చేస్తున్నారు. ప్రాజెక్టు సంబంధించిన మరమ్మతులు పూర్తిస్థాయిలో విద్యుత్ సంస్థ చూస్తుంది. డ్యామ్ పర్యవేక్షణలో అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ తగు సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నారు. ఐదేళ్లకు ఒకసారి మరమ్మతులు చేయాల్సి ఉంటుంది.

2012లో ప్రాజెక్టు నీరు పూర్తిగా అడుగంటిపోవడంతో అనేక సమస్యలు తలెత్తాయి. ఈ నీటిని ఆంధ్రాకు తరలించడంతో ప్రాజెక్టులో నీరు పూర్తి స్థాయిలో తగ్గడం వల్ల విద్యుత్ ఉత్పత్తికి కూడా అంతరాయం ఏర్పడింది. మోటార్ల ద్వారా నీటిని విద్యుత్ ఉత్పత్తికి తరలించడం చేశారు. అప్పటి నుంచి ప్రాజెక్టులో నీటిని నిల్వ చేసేందుకు జెన్కో అధికారులు తగు జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ లీకేజీలు అవుతున్నాయి.


స్లూయిస్‌ల నుంచి లీకవుతున్న నీరు

రబ్బర్ సీజ్‌ల వల్ల నీరు లీకేజీ

● ఏడీ రామకృష్ణ

ప్రాజెక్టు స్లూయిస్ అడుగు భాగంలోని రబ్బర్ సీజ్‌లు అరిగిపోయి స్వల్పంగా లీకేజీ అవుతుంది. నీటి మట్టం తగ్గితే లీకేజీల సమస్య లేకుండా రబ్బర్ సీజ్‌లను మార్చడం సాధ్యపడుతుంది. ప్రస్తుతం విద్యుత్ ఉత్పత్తికి, పాల్వంచ, కొత్తగూడెం మునిసిపాలిటీలకు మంచినీటి సమస్యకు ఎటువంటి ఇబ్బంది ఉండదు.

ఐదు స్లూయిస్ నుంచి లీకేజీలు..

కిన్నెరసాని ప్రాజెక్టు 13 గేట్లలో 7, 8, 9, 10, 12 గేట్ల నుంచి నీరు లీకేజీ అవుతోంది. రబ్బర్ సీజ్‌లు పూర్తిగా అరిగిపోవడం వల్ల ఈ సమస్య తలెత్తింది. ప్రాజెక్టు స్లుయిస్ అడుగు భాగంలో రబ్బర్ సీజ్‌లు అరిగినట్లు అధికారులు గుర్తించారు. 383అడుగుల వరకు నీటి మట్టం తగ్గితే రబ్బర్‌సీజ్‌లు మరమ్మతులు చేసేందుకు అవకాశం ఉంటుంది. ప్రస్తుత నీటి మట్టం 396. 50 అడుగుల్లో ఉండటం వల్ల రబ్బర్ సీజ్‌ల మరమ్మతులు చేయలేని పరిస్థితి ఏర్పడింది. లీకేజీలను అరికట్టాలంటే ప్రత్యామ్నాయ చర్యలపై అధికారులు సమాలోచన చేస్తున్నట్లు తెలిసింది. ఈ లీకేజీల వల్ల నీరు వృథాగా పోతోంది.

ఊయల్లో ఆడ శిశువు

ఖమ్మం కలెక్టరేట్, మే 8 (ఆంధ్రజ్యోతి) : ఏ కష్టం వచ్చిందో తెలియదు కానీ ఓ 8 నెలల ఆడ శిశువును వదిలిపెట్టిన సంఘటన గురువారం జరిగింది. అంతా మంత్రుల పర్యటనలో రద్దీగా ఉండడంతో ఆలస్యంగా ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. మాతాశిశు సంక్షేమ కేంద్రంలోని ఊయలలో 8నెలల చిన్నారిని వదిలిపెట్టి వెళ్లారు. క్రీం కలర్ ఫ్రాక్ వేసి మరీ వదిలిపెట్టి వెళ్లారు. ఈ విషయాన్ని గమనించిన నర్సులు ఆస్పత్రి అధికారులకు తెలిపారు. దీంతో ఆర్ఎంవో డాక్టర్ బి. రాంబాబు తదితరులు ఐసీడీఎస్ అధికారులకు సమాచారాన్ని అందించారు. దీనితో పాటు పోలీసులకు సమాచారాన్ని ఇవ్వడంతో చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ అధికారి విష్ణువందన ఆ బాలికను స్వాధీనం చేసుకుని శిశుగృహానికి తరలించారు. ఈ విషయమై పోలీసులు విచారిస్తున్నారు.



జిల్లా చదరంగం జట్ల ఎంపిక


విజేతకు బహుమతిని అందజేస్తున్న నిర్వాహకులు

ఖమ్మం స్పోర్ట్స్, మే 8(ఆంధ్రజ్యోతి): త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి చదరంగం పోటీలలో పాల్గొనే జిల్లా జట్లను గురువారం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో ఎంపిక చేశారు. ఎంపికలకు జిల్లా వ్యాప్తంగా సుమారు 30 మంది క్రీడాకారులు హాజరైనారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు అండర్-7, 9, 11 విభాగాలలో పోటీలు నిర్వహించి ప్రతిభ చూపిన వారిని జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. జిల్లా జట్టుకు గౌతమ్ క్రిష్ణ, హిమశ్రీనిక, రీతుశ్రీ, నిఖిల్, విహాన్, కృతిప్రీతిక, హరిప్రియశ్రీ, ప్రీతమ్, జూహిత్, ఆరాధ్య, ప్రియశ్రీ ఎంపికైనట్లు జిల్లా చెస్ అసోసియేషన్ బాధ్యులు ప్రకటించారు. ఎంపికలను జిల్లా చెస్ సంఘ బాధ్యులు, కోచ్ గోపీక్రిష్ణ, పలువురు సీనియర్ క్రీడాకారులు సమీక్షించారు.

ఎస్‌హెచ్‌వోలుగా బాధ్యతల స్వీకరణ


సీపీని కలిసిన నూతన ఎస్‌హెచ్‌వోలు

ఖమ్మం ఖానాపురంహవేలి, మే 8(ఆంధ్రజ్యోతి): ఇటీవల జారీ చేసిన ఇన్‌స్పెక్టర్ల బదిలీల ఉత్తర్వుల నేపథ్యంలో గురువారం ఎస్‌హెచ్‌వోలుగా పలువురు బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్‌గా టి. కరుణకర్, త్రీటౌన్ ఇన్‌స్పెక్టర్‌గా మోహన్‌బాబు, టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్‌గా డి. రమేష్ బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం పోలీస్ కమిషనర్ సునీల్ దత్‌ను పోలీస్ కమిషనర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన ఇన్‌స్పెక్టర్లకు సీపీ పలు సూచనలు చేశారు.

చాతకొండలో ముదురుతున్న డొంకరోడ్డు వివాదం

లక్ష్మీదేవిపల్లి, మే 8 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని ఉమ్మడి చాతకొండ గ్రామపంచాయతీలోని డొంక రోడ్డు సర్వే వివాదం రోజురోజుకు ముదురుతోంది. గతంలో రెండు కిలోమీటర్ల మేరకు పైగా వ్యవసాయ భూముల నుంచి ప్రభుత్వం ఏర్పాటు చేసిన డొంక రోడ్డు కబ్జాకు గురైందని అధికారులు సర్వే చేపడితే వ్యవసాయ మార్కెట్ యార్డు పక్క నుంచి చేపట్టాలని గురువారం నిరసన వ్యక్తం చేశారు. అలా కాకుండా కొందరు బడా బాబుల ప్రయోజనాల కోసం ఇష్టారాజ్యంగా రైతుల భూముల నుంచి సర్వే చేపడితే ఊరుకోమని హెచ్చరించారు. కబ్జాదారులను వదిలేసి వ్యవసాయ భూముల నుంచి సర్వే మొదలు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. నిష్పక్షపాతంగా సర్వే చేపట్టినట్లైతే అందుకు మేము అంగీకరిస్తామని తేల్చి చెప్పారు. దీంతో అధికారులు చేపట్టిన సర్వే మధ్యంతరంగా నిలిచిపోయింది.

టీడీపీ కార్యాలయం కబ్జా చేసిన వ్యక్తిపై కేసు

నేలకొండపల్లి, మే 8(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని గువ్వలగూడెం గ్రామంలో నిర్మాణంలో ఉన్న తెలుగుదేశం కార్యాలయాన్ని కబ్జా చేసిన కేసులో గువ్వలగూడెంకు చెందిన రావెళ్ల జానకిరామయ్యపై నేలకొండపల్లి పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. వివరాల ప్రకారం టీడీపీ కార్యాలయ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని కార్యకర్తలు చందాలు వేసుకుని గ్రామానికే చెందిన వంగూరి వీరాస్వామి నుంచి కొనుగోలు చేశారు. స్థలాన్ని వేముల వెంకటనర్సయ్య, ముప్పాళ్ల వెంకటేశ్వర్లు పేర్ల మీద ఎగ్రిమెంటు చేసారు. అప్పట్లో ఖమ్మం ఎంపీగా ఉన్న నామా నాగేశ్వరరావు చేతుల మీదుగా 21-11-2010న టీడీపీ కార్యాలయం నిర్మాణానికి శంఖుస్థాపన చేయించారు. అప్పుడు టీడీపీలోనే ఉన్న గ్రామానికే చెందిన రావెళ్ల శ్రీనివాసరావు వద్ద, కార్యకర్తలందరి సమక్షంలో పార్టీ కార్యాలయంకు సంబంధించిన ఎగ్రిమెంటు పేపర్లను దాచిపెట్టారు. నిధుల లేమితో పార్టీ కార్యాలయం నిర్మాణం మధ్యలో ఆగిపోయింది. అనంతర కాలంలో కొందరు టీడీపీని వదిలి వేరే పార్టీల్లో చేరారు. తిరిగి 2022లో పార్టీ కార్యాలయం నిర్మాణం ప్రారంభించటానికి తెలుగుదేశం కార్యకర్తలు ప్రయత్నాలు ప్రారంభించగా గ్రామానికే చెందిన రావెళ్ల జానికిరామయ్య అనే వ్యక్తి స్థలం నాది, ఇక్కడ ఎటువంటి నిర్మాణం చేయటానికి వీల్లేదంటూ అడ్డు తగిలాడు. తెలుగుదేశం కార్యకర్తలపై దాడులకు తెగబడ్డాడు. టీడీపీ కార్యకర్తలు శ్రీనివాసరావును కాగితాలు అడగ్గా, తన దగ్గర లేవని, జానకిరామయ్య తీసుకెళ్లాడని చెప్పాడు. కాగితాలు తీసుకెళ్లిన జానకిరామయ్య గ్రామ పంచాయతీలో నిర్మాణంలో ఉన్న కార్యాలయాన్ని తన పేరుపైకి మార్చుకుని, నెంబరు తీసుకున్నట్లు తెలుగుదేశం కార్యకర్తలు గుర్తించారు. దీంతో తమకు న్యాయం చేయాలని కబ్జాలో ఉన్న పార్టీ కార్యాలయాన్ని తిరిగి పార్టీకి అప్పగించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం వేముల వెంకటనర్సయ్య పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పూర్వాపరాలు పరిశీలించిన పోలీసులు అన్ని ఆధారాలను పరిశీలించిన అనంతరం రావెళ్ల జానకిరామయ్యపై కేసును నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.


కబ్జాకు గురైన టీడీపీ కార్యాలయం

లారీ ఢీకొన్న ప్రమాదంలో..
ఖమ్మం కార్పొరేషన్ ఉద్యోగికి గాయాలు

వైరా, మే 8 (ఆంధ్రజ్యోతి): వైరాలోని శాంతినగర్ సమీపంలో ద్విచక్రవాహనం లారీని ఢీకొట్టిన ప్రమాదంలో ఖమ్మం కార్పొరేషన్‌లో పనిచేస్తున్న అడపా భవానీ తీవ్రంగా గాయపడింది. ఆమె పరిస్థితి విషమంగా ఉంది. గురువారం ఉదయం ఏడుగంటల సమయంలో ఖమ్మం నుంచి వైరా మండలంలోని ఓ గ్రామంలో వివాహానికి వెళ్తూ మార్గమధ్యలోని వైరా శాంతినగర్ సమీపంలో ఆగి ఉన్న లారీ టైర్లను తన ద్విచక్రవాహనంతో భవానీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో భవానీ తలకు తీవ్రగాయాలయ్యాయి. అదే సమయంలో అటువైపు వెళ్తున్న ఖమ్మం రూరల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ తన స్నేహితులతో కలిసి అపస్మారక స్థితిలో ఉన్న భవానీని తన కారులోనే వైరా ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం తరలించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఆర్ఐ ప్రసాద్ వెంటనే వైరా తహసీల్దార్‌కు సమాచారం ఇవ్వగా తహసీల్దార్ శ్రీనివాసరావుకు స్థానిక డాక్టర్లతో మాట్లాడి ప్రథమ చికిత్స చేయించారు. సకాలంలో డయల్ 100, 108నెంబర్లకు ఫోన్ చేసినా గంట వరకు స్పందించకపోవడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. భవానీ బ్యాగులో ఉన్న గుర్తింపుకార్డు ఆధారంగా ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ అధికారులకు సమాచారమిచ్చారు. వైరా డాక్టర్ల సూచనల మేరకు వెంటనే ఖమ్మం అక్కడి నుంచి హైదరాబాద్‌కు భవానీని తరలించారు.



వైరా ఏసీపీ బదిలీ

వైరా, మే 8 (ఆంధ్రజ్యోతి) వైరా ఏసీపీగా గత రెండున్నర సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న ఏసీపీ ఎంఏ రెహమాన్ గురువారం సా యంత్రం బదిలీ అయ్యారు. హైదరాబాద్ ఏసీపీగా విధులు నిర్వహిస్తున్న ఎస్. సారంగపాణి వైరా ఏసీపీగా బాధ్యతలు చేపట్టనున్నారు. రహెమాన్‌ను డీజీ కార్యాలయానికి అటాచ్ చేశారు.


సారంగపాణి

గంజాయి ముఠా పట్టివేత


పట్టుబడిన నిందితులతో పోలీసులు

అశ్వారావుపేట రూరల్, మే 8(ఆంధ్రజ్యోతి): గంజాయిని తరలిస్తున్న ముఠాను అశ్వారావుపేట పోలీసులు గురువారం పట్టుకున్నారు. స్థానిక సీఐ కార్యాలయంలో సీఐ నాగరాజు విలేకర్ల సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. అశ్వారావుపేటకు చెందిన షేక్ ఫీరోజ్‌ఖాన్, గండికోట ప్రభుకుమార్, పసుపులేటి గోపి ఒడిస్సాలోని ఏంవీపీ ప్రాంతానికి చెందిన రాము అనే వ్యాపారి వద్ద రూ.2.75లక్షల విలువైన 5.5 కిలోల గంజాయిని కొనుగోలు చేసి విక్రయించేందుకు తీసుకువస్తున్నారు. ఆంధ్రాలోని ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం వేగవరానికి చెందిన పుట్టా జగదీశ్, గుంటూరు జిల్లా ఇర్లపాడుకు చెందిన ఆవుల సుధీర్‌రెడ్డి, ఎన్టీఆర్ జిల్లా కంకిపాడు మండలం ఉప్పలూరుకు చెందిన తిరువీధుల కార్తీక్, హైదరాబాద్ చంపాపేట్‌కు చెందిన బుల్లా సంజయ్ అనే వ్యక్తులు గంజాయిని తీసుకునేందుకు ఊట్లపల్లి ప్రాంతానికి వచ్చారు. ఊట్లపల్లి ప్రాంతంలో ఓ తోటలో వద్ద గంజాయిని తీసుకుని ఏడుగురు వ్యక్తులు అశ్వారావుపేటకు వస్తున్నారు. సమాచారం మేరకు సీఐ నాగరాజు ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టగా గంజాయి తరలిస్తున్న ముఠా పట్టుబడింది. ఏడుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు. గంజాయి ముఠా వద్ద నుంచి ఆరు చరవాణీలు, మూడు ద్విచక్ర వాహనాలను, 5.5 కిలోల గంజాయిని సీజ్ చేసినట్లు వివరించారు. ప్రధాన వ్యాపారి రాము పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఇందులో ఇంకొంత మంది ఉన్నట్లుగా సమాచారం ఉందని, ప్రత్యేక బృందాలు వివరాలు సేకరిస్తున్నాయని, త్వరలో మరికొంతమందిని అరెస్ట్ చేసే అవకాశం ఉందన్నారు. అయితే గంజాయిని కొనుగోలు చేసిన వ్యక్తుల్లో ఇద్దరు విద్యార్థులు ఉన్నట్లుగా సమాచారం. సమావేశంలో ఎస్ఐ యయాతిరాజు పాల్గొన్నారు.

యువతి అనుమానాస్పద మృతి.. ?

సత్తుపల్లిరూరల్, మే8 (ఆంధ్రజ్యోతి): ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో పనిచేస్తున్న నర్స్ ఒకరు ఉరి వేసుకుని మృతిచెందినది. వివరాలు ఇలా ఉన్నాయి. పెనుబల్లి మండలం బ్రహ్మళకుంటకు చెందిన భూక్యా కల్యాణి (22) సత్తుపల్లి పట్టణంలోని మసీద్ రోడ్‌లో అద్దెకు నివాసం ఉంటూ ఓ చిన్న పిల్లల వైద్యశాలలో కొద్దికాలంగా పనిచేస్తుంది. ఈ క్రమంలో అద్దె ఇంట్లో ఉరి వేసుకుని అనుమానాస్పద స్థితిలో ఉండగా గమనించిన చుట్టుపక్కల వారు బంధువులతో పాటు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించి మృతురాలి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



వరకట్న వేధింపుల కేసులో జైలు శిక్ష

బూర్గంపాడు, మే 8(ఆంధ్రజ్యోతి): వరకట్నం వేధింపుల కేసులో నిందితుడికి భద్రాచలం ప్రథమ శ్రేణి న్యాయమూర్తి శివనాయక్ ఆరు నెలల జైలు శిక్షతో పాటు రూ.500జరిమానా విధించారు. భద్రాచలం ఫస్ట్ క్లాస్ కోర్టు వివరాలు ప్రకారం...బూర్గంపాడు మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన యారం శ్రీలక్ష్మీ తన భర్త కోటిరెడ్డి అదనపు కట్నం కోసం వేదిస్తున్నాడని 2016వ సంవత్సరంలో బూర్గంపాడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అప్పటి ఏస్ఐ 149బై 2016గా కేసు నమోదు చేసి కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. అప్పటి నుంచి కోర్టులో విచారణ కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో గురువారం ప్రథమ శ్రేణి న్యాయమూర్తిని తీర్పు వెలువరించారు. ముద్దాయి కోటిరెడ్డికి ఆరు నెలల జైలు శిక్షతో పాటు రూ.500 జరిమానా విధించినట్లు తీర్పునిచ్చారు.

విద్యుత్ తీగలు తగిలి పాడిగేదె మృతి

మధిరరూరల్, మే8(ఆంధ్రజ్యోతి): పొలాల్లో తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలు తగిలి మధిర మండలం మల్లారం గ్రామంలో ఓ రైతుకు చెందిన పాడి గేదె గురువారం మృతిచెందింది. రైతు తెలిపిన కథనం ప్రకారం మందడపు అర్జున్‌రావు అనే రైతుకు చెందిన పాడిగేదె మల్లారం, బ్రాహ్మణపల్లి సమీపంలోని ఏటి వద్దగల పొలాల్లో మేత కోసం వెళ్లింది. మేత మేస్తుండగా బాగా తక్కువ ఎత్తులో ఉన్న కరెంట్ తీగలు తగిలి పొలంలో గేదె అక్కడికక్కడే మృతిచెందింది.. గేదె విలువ రూ.లక్ష ఉంటుందని రైతు తెలిపాడు.

చరణ్‌తేజకు బార్ ఆధ్వర్యంలో సన్మానం

ఖమ్మం లీగల్, మే 8 (ఆంధ్రజ్యోతి): ఖమ్మానికి చెందిన కోటి చరణ్‌తేజ ఇటీవల జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికయ్యారు. ఈయన ఖమ్మంకు చెందిన న్యాయవాది కోటి రామకృష్ణ కుమారుడు. చరణ్‌తేజ ఎంపికపట్ల బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు తొండపు వెంకటేశ్వరరావు, గద్దల దిలీప్‌కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ హాల్‌లో గురువారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు మాట్లాడుతూ ఆయన ఇంకా ఎంతో ఎత్తుకు ఎదగాలని, బాధ్యతతో పనిచేసి ఖమ్మంకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. చరణ్‌తేజ మాట్లాడుతూ బాధ్యతతో పనిచేసి తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడతానని, ఆకాంక్షల మేరకు పనిచేసి మంచిపేరు సంపాదిస్తానని అన్నారు.

సీపీఐ నాయకుడిని పరామర్శించిన కూనంనేని



ముత్తయ్యను పరామర్శిస్తున్న కూనంనేని

ఖమ్మం రూరల్, మే 8(ఆంధ్రజ్యోతి): ఏదులాపురం మున్సిపాలిటి పరిధిలోని పల్లెగూడెం గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు చుండూరు ముత్తయ్య ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లో చికిత్స తీసుకుని ఇంటికి చేరాడు. ఈ విషయం తెలుసుకున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు గురువారం వారి ఇంటికి వెళ్లి ముత్తయ్యను పరామర్శించారు. ఈ సందర్భంగా ముత్తయ్య ఆరోగ్యపరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. అనంతరం వివాహవేడుకకు హాజరైయ్యారు. నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, మండల కార్యదర్శి సుధాకర్, నాయకులు లింగా వెంకటనారాయణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కేఎంసీలో కొనసాగుతున్న వడపోత

రెండో రోజూ కొనసాగిన విచారణ

ఇప్పటి వరకు11 మంది బినామీ కార్మికుల గుర్తింపు

కేఎంసీలో తిష్టవేసిన వారిని బయటకు పంపాలని డిమాండ్



ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయం

ఖమ్మం సంక్షేమ విభాగం, మే 8(ఆంధ్రజ్యోతి): ఖమ్మం నగర పాలక సంస్థలో పని చేసే కార్మికుల లెక్కను తెల్చే పనిలో అధికారుల ఉద్యోగుల వడపోత కొనసాగుతోంది. గురువారం రెండో రోజు ఖమ్మం నగరంలోని పారిశుధ్య విభాగంలో డివిజన్లలో పని చేసే పబ్లిక్ హెల్త్ వర్కర్ల విచారణ కొనసాగింది. కాగా ఇప్పటి వరకు 11మందికి పైగా బినామీ కార్మికులను విచారణలో గుర్తించినట్లు అనధికారికంగా సమాచారం తెలిసింది. ఒక్కో పబ్లిక్ హెల్త్ వర్కర్ రూ. లక్షకు పైగా వేతనాలు తీసుకుంటూ వారి స్థానంలో రూ.12వేలకు బినామీ కార్మికులను ఏర్పాటు చేసుకొని మరి కొంత నజరానాలను పారిశుధ్య విభాగంలోని జవాన్లు, ఇన్‌స్పెక్టర్లు అందించే ప్రభుత్వం అందించే వేతనాలు పొందుతున్నారు. కాగా విచారణలో కనీసం నడవలేని వారిని, ఆరోగ్యం సరిగా లేని వారిని గుర్తించిన అధికారులు ఆయా ఉద్యోగులను ప్రశ్నించారు. పనులు ఎవరు చేస్తున్నారు. ఏ డివిజన్‌లో పనిచేస్తున్నారు అనే విషయాలను కూడా వృద్ధాప్యంలో అనారోగ్యంతో ఉన్న కార్మికులు చెప్పలేక పోయారు. ఇలా 11మందికి పైగా గుర్తించినట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు 75శాతం కార్మికులు విచారణకు హాజరయ్యారు. మరొక రోజు విచారణ జరిగే అవకాశం ఉంది.

కారుణ్య నియామకంతో కేఎంసీలో తిష్ట

ఖమ్మం నగరంలోని డివిజన్లలో పారిశుధ్య విభాగంలో పనిచేస్తూ మరణించిన వారు లేదా అనారోగ్యంతో ఉన్న వారికి వారి కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకంలో ఉద్యోగాలు కల్పించారు. ఇలా ఉద్యోగాలు పొందిన వారు తిరిగి డివిజన్లలోనే పారిశుధ్య విభాగంలో బాధ్యతలు చేపట్టాల్సి ఉంటుంది. కానీ అలా కాకుండా కార్పొరేటర్లు, అధికారుల సిఫార్సులతో ఏళ్ల తరబడి ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో తిష్ట వేశారు. పలు విభాగాల్లో అసిస్టెంట్‌లుగా ట్యాగ్‌లైన్లు తగిలించుకొని మరో పదిమందికి పైగా తిరుగుతున్నారు. డివిజన్లలో ఉద్యోగుల వడపోత ప్రారంభించిన అధికారులు ఖమ్మం నగర పాలక సంస్థలోను పారిశుధ్య విభాగానికి ఉద్యోగ నియామకం జరిగి కార్యాలయంలో ఉన్న ఉద్యోగులను గుర్తించాలని ఉద్యోగుల మధ్య డిమాండ్ పెరుగుతుంది. కారుణ్య నియామకం పేరుతో తిష్ట వేసిన వారిని బయటకు పంపాలని డిమాండ్ వినిపిస్తోంది.

ఔట్ సోర్సింగ్ కార్మికుల వేతనాలు చెల్లించాలి

వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి వినతి



వినతిపత్రాన్ని అందిస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు

ఖమ్మం కలెక్టరేట్, మే 8(ఆంధ్రజ్యోతి): జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులకు గత రెండు నెలల జీతాలు చెల్లించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకి సీఐటీయూ, టీయూసీఐ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు తుమ్మ విష్ణువర్ధన్, టీయూసీఐ జిల్లా కార్యదర్శి జి.రామయ్యలు మాట్లాడుతూ చాలీచాలని జీతంతో పనిచేస్తున్న కార్మికులకు రెండు నెలలుగా జీతాలు లేకపోవడంతో కార్మికుల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయని తెలిపారు. పెరిగిన ధరలతో కార్మికుల కుటుంబాలు గడవడం తీవ్ర ఇబ్బందులుగా ఉంది. సెలవులు పెట్టుకొని రోజువారి కూలి పనులకు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందని జీతాలు ఇవ్వాలంటూ కాంట్రాక్టర్‌కు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. వైద్య విధాన పరిషత్ నుంచి డీఎంఈ కి మారిన తర్వాత సాంకేతిక కారణాల వలన పూర్తిస్థాయి బిల్లులు ప్రభుత్వ నుంచి చెల్లించడం లేదని కాంట్రాక్టర్ చెబుతూ కార్మికులకు వేతనాలు చెల్లించడం లేదని ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరారు.

ఉగ్రవాదం దేశానికి పెను ప్రమాదం

పెరుగుతున్న ఆర్థిక అంతరాలు

కమ్యూనిజానికి ప్రత్యామ్నాయం లేదు

ఈర్లపుడి సభలో కూనంనేని



సభలో మాట్లాడుతున్న కూనంనేని

రఘునాథపాలెం, మే 8(ఆంధ్రజ్యోతి): ఉగ్రవాదం దేశానికి పెను ప్రమాదం వంటిదని అది ఏ రూపంలో ఉన్నా ఉగ్రవాదాన్ని తుద ముట్టించాల్సిందేనని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పేర్కొనారు. ఉగ్రవాదంపై పోరుకు భారత కమ్యూనిస్టు పార్టీ అన్ని విధాలుగా సహకరిస్తుందన్నారు. సీపీఐ శత జయంతి ఉత్సవాల సందర్భంగా గురువారం రఘునాథపాలెం మండలం ఈర్లపుడిలో నిర్వహించిన సభలో కూనంనేని సాంబశివరావు మాట్లాడారు. దేశంలో ఆర్థిక అంతరాలు పెరుగుతున్నాయని ధనికులు మరింత ధనికులు అవుతుండగా పేదలు ఇంకా నిరుపేదలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంపద కొంతమంది చేతిలోకి వెళ్లటమే ఇందుకు కారణంగా తెలుస్తోందన్నారు. ప్రస్తుతం దేశంలో కుటుంబ అవసరాలు తీర్చుకోలేక ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాల సంఖ్య పెరిగిందన్నారు. దారిద్ర్య రేఖకు దిగువన జీవించే వారి సంఖ్య క్రమేపి పెరుగుతుందన్నారు. మతం మాటున ఖర్మ సిద్ధాంతాన్ని బయటకు తీసుకొస్తున్నారని ఇది సమాజానికి ప్రమాదకరమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. ఇదే పరిస్థితుల్లో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని సైతం పరిగణలోకి తీసుకుంటున్నారని తెలిపారు. ప్రపంచంలో కమ్యూనిజానికి మరో పృత్యామ్యాయ సిద్దాంతం లేదన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల పోరాటంలో అనేక విజయాలను సాధించిందన్నారు. పేదల పక్షాన పోరాడేది ఎర్ర జెండాలు మాత్రమే అన్నారు. అంతకు ముందు ఈర్లపుడిలో నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు జండావిష్కరణ చేశారు. మండల కార్యదర్శి శ్రీనివాసరావు, నాయకులు దండి సురేశ్, మహ్మద్ మౌలానా, జమ్ముల జితేందర్‌రెడ్డి, శింగు నర్సింహారావు, తాటి వెంకటేశ్వర్లు, ఆజ్మీర రామ్మూర్తి, పగడాల మల్లేష్, బాగం ప్రసాద్ పాల్గొన్నారు.

అనుమతి లేకుండానే ఎగ్జిబిషన్లు

ఖమ్మం సంక్షేమ విభాగం, మే 8(ఆంధ్రజ్యోతి): వేసవి సెలవ్‌లు రావటంతో విద్యార్థులు, వారి తల్లి, దండ్రులను ఆకర్షించేందుకు అందమైన సెట్టింగ్‌లతో ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయటం ఇటీవల కాలంలో ఎక్కువైంది. అయితే ఎగ్జిబిషన్లు ఏర్పాటు సమయంలోనే మున్సిపాలిటీ నుంచి ఫైర్, పోలీసు ఇలా పలు ప్రభుత్వశాఖల నుంచి అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. కానీ ఖమ్మంలోని పెవిలియన్ మైదానంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌కు అనుమతులు రాకముందే ప్రారంభించారు. మూడేళ్ల పైబడిన వారందరూ టిక్కెట్లు ఇవ్వాలంటూ డబ్బులు వసూళ్లు చేసి ఎగ్జిబిషన్‌లోకి పంపుతున్నారు. అనుమతి లేకుండా నిర్వహించే ఎగ్జిబిషన్‌లో ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవ్వరనేది ప్రశ్న ఉత్పన్నతమైతుంది. అధికారులు స్పందించి అనుమతి లేకుండా నిర్వహించే ఎగ్జిబిషన్‌లపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

జిల్లా జైలును సందర్శించిన న్యాయాధికారి



ఖైదీల హాజరు పట్టికను పరిశీలిస్తున్న న్యాయాధికారి

ఖమ్మం లీగల్, మే 8 (ఆంధ్రజ్యోతి): న్యాయసేవాధికారసంస్థ కార్యదర్శి చంద్రశేఖరరావు గురువారం జిల్లా జైలును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఖైదీల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఖైదీలకు ఉన్న హక్కులను గూర్చి వివరిస్తూ జైల్లో వారికి కల్పిస్తున్న సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఖైదీల హాజరు పట్టికను తనిఖీచేశారు. కార్యక్రమంలో జైలు సిబ్బంది, డిఫెన్స్ కౌన్సిల్ హనుమంతరావు పాల్గొన్నారు.

క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం విజయవంతం



కార్యక్రమంలో పాల్గొన్న మహిళా న్యాయాధికారులు, న్యాయశాఖ ఉద్యోగులు

ఖమ్మం లీగల్, మే 8 (ఆంధ్రజ్యోతి): న్యాయసేవాధికార సంస్థ ఆవరణలో నిర్వహించిన క్రికెటర్ యువరాజ్‌సింగ్ ఫౌండేషన్ యువికెన్, స్వస్థ్ మహిళా, స్వస్థ్ భారత్ ఆధ్వర్యంలో న్యాయాధికారులు, న్యాయశాఖ ఉద్యోగులకు నిర్వహించిన ఉచిత బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్, అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు జిల్లా న్యాయాధికారి ఉమాదేవి మాట్లాడుతూ మన దేశంలో క్యాన్సర్ మహమ్మారి అనేకమంది ప్రాణాలను బలిగొంటుందని, దీనిని నివారించటానికి మహిళలు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. యువరాజ్ సింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇలాంటివి స్క్రీనింగ్ పరీక్షలు, అవగాహన తరగతులు నిర్వహించటం అభినందనీయమని ముఖ్యంగా మహిళలకు రేడియేషన్ లేకుండా త్వరితగతిన తక్షణ పరీక్షలు, గోప్యతతో నిర్వహించటం అభినందనీయని క్యాన్సర్ యొక్క ప్రారంభ సంకేతాలు, లక్షణాలు ఎలా ఉంటాయనేది తెలుసుకోవటం ద్వారా మహిళలు స్వీయ పరీక్ష పద్ధతులను పాటించి క్యాన్సర్ గురించి అవగాహన కలిగి ఉంటారని అన్నారు.

ఈ కార్యక్రమంలో న్యాయాధికారులు అపర్ణ, కల్పన, శివరంజని దీప, రజని, బిందు ప్రియ, చంద్రశేఖరరావు, మరియు ఫౌండేషన్ బాధ్యులు షహనాజ్ భాను, సత్యవతి, విద్యశ్రీ, న్యాయసేవా ఉద్యోగుల సంఘం బాధ్యులు శ్రీనివాసరాజు, శ్రీనివాసరెడ్డి, ఓంకార్, రాదే శ్యామ్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

మధిరటౌన్, మే8(ఆంధ్రజ్యోతి): మధిర బంజార కాలనీ శ్రీలక్ష్మీ పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి దేవాలయ 16వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం రాత్రి నిర్వహించిన కల్యాణం వైభవంగా జరిగింది. వైఖానస ఆగమ శాస్త్ర పం డితులు వేదాంతం సుధీర్‌నాథ్ ఆచార్యులు, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస అనంతాచార్యుల ఆధ్వర్యంలో కల్యాణ తంతును నిర్వహించారు. తిరుమల తిరుపతిలో నిర్వహించినట్లు వైఖానస ఆగమ శాస్త్రం ప్రకారం కల్యాణం నిర్వహించారు. ప్రత్యేక అభిషకాలు నిర్వహంచిన అనంతరం, విష్వక్సేనస పూజ, పుణ్యాహవచనం, నవ దేవాత్య హోమములు తరువాత హోమశాలలో దంపతుల చేత ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నమాచార్య సంకీర్తనలు, మహిళా కోలాట బృందం వారు నిర్వహించిన ప్రదర్శనలు అలరించా యి. ఈ కార్యక్రమంలో మల్లాది వాసు, కళ్యాణపు పుల్లారావు, గొండేల ముత్తయ్య, నాగిరెడ్డి, కోనేరు లీలాశంకర్, కటకం నరసింహరావు, చీదిరాల సత్యనారాయణ తదితరులున్నారు.

సమరయోధురాలికి నివాళులు



నివాళులు అర్పిస్తున్న తాతా మధు

తిరుమలాయపాలెం, మే8(ఆంధ్రజ్యోతి): మండలంలోని కేశ్వాపురం గ్రామానికి చెందిన న్యూడెమోక్రసీ నేత ఉన్న వీరయ్య సతీమణి భారతమ్మకు వివిధ పార్టీల నేతలు గురువారం ఘన నివాళులర్పించారు. ఆమె దశ దిన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి వివిధ పార్టీల నేతలు పూలమాలలువేసి నిశాళులర్పించారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్, మాజీమంత్రి సంబాని చంద్రశేఖర్, డీసీసీబీ డైరెక్టర్ చావా వేణు, సీపీఎం నాయకులు పోతినేని సుదర్శన్, నున్నా నాగేశ్వరరావు బండి రమేష్, తెలంగాణ పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు పుసులూరి నరేందర్ , మాస్‌లైన్‌నాయకులు కమ్మకోమటి నాగేశ్వరరావు, రాయలరాజా, యడ్లపల్లి నవీన్, కాంగ్రెస్ నాయకులు బెల్లం శ్రీను, ఉన్నం రాజశేఖర్, సీపీఎం నాయకులు పి.సుధాకర్, కొమ్ము శ్రీను నివాళులర్పించారు.

ఘనంగా లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో పూజలు



లక్ష్మీ నృసింహస్వామి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

సత్తుపల్లి, మే8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తుంబూరులో బ్రహ్మోత్సవాలు జరుపుకుంటున్న లక్ష్మీ నృసింహ స్వామివారి దేవస్థానంలో గురువారం రాత్రి భూ సమేత లక్ష్మీ నృసింహస్వామివారి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేపట్టారు. నేడు స్వామివారి గ్రామోత్సవంతో పాటు ఉదయం సుదర్శన లక్ష్మీ నారసింహ యజ్ఞం తదితర పూజా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది.

తుంబూరులో నిర్వహిస్తున్న వార్షిక బ్రహోత్సవాల సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవెంకట వీరయ్య హాజరయ్యారు. ఆయనను ఆల య కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కూసంపూడి రామారావు, కూసంపూడి మహే ష్, చిలుకుర్తి కృష్ణమూర్తి, శ్రీనివాసరావు, కొప్పుల అప్పారావు, దేవరపల్లి ప్రసాద్, మోరంపూడి శ్రీనివాసరావు, తా ళ్లూరి రామారావు, వడ్డే వెంకటేశ్వరరావు, వల్లభనేని పవన్, పర్వతనేని వేణు, కాల్నేని వెంకటేశ్వరరావు, మేడా జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కూలీలను ఆదుకోవాలి

తిరుమలాయపాలెం, మే8(ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతంలో శ్రమదోపిడికి గురవుతున్న వ్యవసాయకూలీలను ఆదుకోవాలని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ డివిజన్ కార్యదర్శి బండెల వెంకయ్య, కమ్మకోమటి నాగేశ్వరరావు కోరారు. గురువారం మండలంలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నాయని, సామాన్య ప్రజలకు ఏదీ అందుబాటులో లేదన్నారు. వ్యవసాయకూలీలు సరైన పనిలేక ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్లి వెట్టిచాకిరి చేస్తున్నారన్నారు ఉపాధి కూలీలకు రూ.600 వేతనం ఇవ్వాలన్నారు. బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో పయనిస్తుందన్నారు. ఈ సమావేశంలో నాయకులు వెంకటేశ్వర్లు, వెంకన్న, పి.వెంకటస్వామి, బానోతు శంకర్, ఉన్నం నాగేశ్వరరావు, బండి వీరయ్య, వెంకన్న, నామా అప్పారావు పాల్గొన్నారు.

యాదవులు అన్ని రంగాల్లో రాణించాలి



సమావేశంలో పాల్గొన్న యాదవసంఘం నాయకులు

పెనుబల్లి, మే 8 (ఆంధ్రజ్యోతి): యాదవులు విద్యా, ఆర్థిక, రాజకీ య, సామాజిక రంగాల్లో అభివృద్ధి సాధించాలని తెలంగాణ యాదవ విద్యావంతుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు చెలికాని వెంకట్ పిలుపునిచ్చారు. గురువారం వీఎంబంజర్‌లో జరిగిన యాదవ విద్యావంతుల ఐక్యవేదిక జిల్లా మహాసభల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యావంతుల శిక్షణ తరగతుల్లో జిల్లా అధ్యక్షుడు చెక్కిలాల మోహన్‌రావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగా సీతరాములు, డీసీసీబీ మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, పసల శ్రీనివాసరావు, కట్టబోయిన మోహన్‌రావు, కర్రీ కుటుంబరావు, గుమ్మా రోశయ్య, జిల్లా మహిళా అధ్యక్షురాలు ఇందుమతి, గోసు వీరభద్రరావు, కొప్పుల గోవిందరావు, గాయం తిరుపతిరావు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు సన్మానం



కలెక్టర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

వైరా, మే 8 (ఆంధ్రజ్యోతి): వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా సమక్షంలో కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌ను వైరా మండలంలోని గరికపాడు సొసైటీ డైరెక్టర్ మేరుగు రత్నరాజ్ సన్మానించారు. గురువారం ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాల నూతన భవన సముదాయ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానిఏకి వచ్చిన మంత్రి రాజనర్సింహా సమక్షంలో కలెక్టర్‌ను శాలువాతో సన్మానించారు. గరికపాడు గ్రామంలో అనేక సంవత్సరాల నుంచి అధ్వానంగా ఉన్న కల్వర్టు నిర్మాణానికి కలెక్టర్ తాము కోరిన వెంటనే నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతగా సన్మానం చేశామని రత్నరాజు తెలిపారు.

భారత సైన్యానికి సంఘీభావంగా ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

కారేపల్లి, మే8(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో గురువారం సీపీఎం కమిటీ ఆధ్వర్యంలో భారత సైన్యానికి సంఘీభావంగా మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకుడు కొండెబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశమంతా ఏకతాటిపై నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. ఉగ్రవాదం ఎప్పటికీ ప్రమాదకరమేనన్నారు. ఇటువంటి వాటిని ప్రక్షాళన చేయాలని కోరారు. ఉగ్ర చర్యలు ప్రతి ఒక్కరూ నిరసించాలని కోరారు. ఉగ్ర చర్యలు ఎప్పటికీ సహేతుకం కాదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కె.నరేందర్, తలారి దేవప్రకాష్, ముక్క సీతారాములు, బందేలీ, ముండ్ల ఏకాంబరం, రామమల్లు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చెల్లని చెక్కు కేసులో 6 నెలల జైలుశిక్ష

ఖమ్మం లీగల్, మే 8 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం నగరంలోని శ్రీనగర్ కాలనీ ప్రాంతానికి చెందిన నెల్లూరి సతీష్‌కి చెల్లని చెక్కు కేసులో 6నెలలు జైలు శిక్షతో పాటు ఫిర్యాదికి 2లక్షల రూపాయల నష్టపరిహారం క్రింద చెల్లించాలని ఖమ్మం రెండవ అదనపు ప్రథమశ్రేణి కోర్టు న్యాయాధికారి ఏపూరి బిందు ప్రియ గురువారం తీర్పుచెప్పారు. కేసు వివరాలు ఖమ్మం నగరంలోని రోటరీనగర్‌కు చెందిన ఫిర్యాది దనావత్ గోవింద్ వద్ద నిందితుడు తన కుటుంబ అవసరాల నిమిత్తం రెండు పర్యాయాలు ఒక్కో లక్ష రూపాయలు చొప్పున 27-11-2018, 04-12-2018 నాడు రెండుసార్లు రెండు లక్షల రూపాయలు అప్పుగా తీసుకొని అదేరోజు ప్రాంసరీనోటు వ్రాయించి ఇచ్చినాడు. కొంతకాలం తరువాత ఫిర్యాది రుణం తిరిగి చెల్లించమని ఒత్తిడిచేయగా 24 సెప్టెంబర్ 2019న 2లక్షల రూపాయలకు చెక్కు జారీచేసినాడు. చెక్కును ఫిర్యాది తన బ్యాంకు ఖాతాలో జమచేయగా నిందితుని ఖాతాలో సరిపడా నగదు లేనందున చెక్కు తిరస్కరణకు గురైంది. ఫిర్యాది తన న్యాయవాది నునావత్ రవీందర్ ద్వారా లీగల్ నోటీసు జారీచేసి కోర్టులో ప్రైవేటు కేసు దాఖలు చేశారు. కేసును విచారించిన న్యాయాధికారి నేరం రుజువుకావటంతో ఆరు నెలల జైలు శిక్ష, ఫిర్యాదిదారుడికి రెండు లక్షల రూపాయాల జరిమానా చెల్లించాలని తీర్పు చెప్పారు.

మూడేళ్ల తర్వాత కదలిక

» రోడ్డు అలైన్‌మెంట్ మార్కింగ్ ఇచ్చిన మునిసిపల్ ఇంజనీరింగ్ అధికారులు

వైరా, మే 8 (ఆంధ్రజ్యోతి): వైరాలో కీలకమైన రిజర్వాయర్ రోడ్డుకు అలైన్‌మెంట్ మార్కింగ్ హడావుడిపై అనేక సందేహాలు వెల్లువెత్తాయి. మూడు సంవత్సరాల నుంచి అటకెక్కిన ఈ రోడ్డు అభివృద్ధి వ్యవహారంపై గురువారం మునిసిపల్ కమిషనర్ చింతా వేణు, టీపీవో ఇటుకాల భాస్కర్, డీఈఈ, ఏఈ, మునిసిపల్ సిబ్బంది హడావుడి చేశారు. రోడ్డు అలైన్‌మెంట్ మార్కింగ్‌తో స్థానికులు అనేక అభ్యంతరాలు వ్యక్తం చేశారు. దాదాపు 80నుంచి 100అడుగుల వెడల్పు ఉన్న ఈ రిజర్వాయర్ రోడ్డు ఆక్రమణలతో కుచించుకుపోయింది. క్రాస్‌రోడ్డు వద్ద జాతీయ ప్రధాన రహదారి నుంచి రిజర్వాయర్ కుడికాల్వ ప్రధాన లాకుల వరకు రోడ్డు అభివృద్ధి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సుడా నుంచి రూ.కోటి మంజూరయ్యాయి. అసెంబ్లీ ఎన్నికలకు ముందు అప్పటి ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ రోడ్డు అభివృద్ధికి పనులకు శంకుస్థాపన చేశారు. అయితే రోడ్డు అభివృద్ధికి ఆక్రమణదారులు మరికొంతమంది అభ్యంతరం వ్యక్తం చేశారు. 60అడుగుల వెడల్పుతో రోడ్డు నిర్మించేందుకు అప్పట్లో చేసిన ప్రయత్నాలు ప్రయత్నించలేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత వైరా రిజర్వాయర్ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేదానిలో భాగంగా ఈ రోడ్డును కూడా అభివృద్ధి చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ నిర్ణయించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో ఈ రోడ్డు సరిహద్దులను గుర్తించి అలైన్‌మెంట్ మార్కింగ్ కోసం మునిసిపల్ అధికారులు రంగంలోకి దిగారు. జాతీయ ప్రధాన రహదారి ముందు ఈ రోడ్డు వెడల్పు కేవలం 52అడుగులుగా మాత్రమే ఉంది. కొన్నిచోట్ల 75అడుగులు, రిజర్వాయర్ ప్రధాన లాకుల వద్ద 60 అడుగులుగా మాత్రమే ఉన్నట్లు మునిసిపల్ ఇంజనీరింగ్ అధికారుల సర్వేలో తేలింది. ఈ అలైన్‌మెంట్ మార్కింగ్ రోడ్డు వెడల్పు సరిహద్దులపై స్పష్టత కోరుతూ వైరా తహసీల్దార్‌కు ఒక నివేదిక సమర్పిస్తున్నామని అక్కడి నుంచి స్పష్టత రాగానే రోడ్డు అభివృద్ధి పనులు చేపడతామని మునిసిపల్ అధికారులు తెలిపారు.



రోడ్డు మధ్యలో మార్కింగ్ ఇస్తున్న మునిసిపల్ ఇంజనీరింగ్ అధికారులు

గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

» జడ్పీ డిప్యూటీ సీఈవో శిరీష



మాట్లాడుతున్న జడ్పీ సీఈవో శిరీష

కారేపల్లి, మే8(ఆంధ్రజ్యోతి): అధికారులు ఎప్పటికప్పుడు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో శిరీష అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసానికి సంబంధించి వచ్చిన దరఖాస్తులపై ఎంపీడీవో సురేందర్‌ను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ఎక్కడా మురుగు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీవో రవీంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పూర్తిస్థాయి వేతనమివ్వాలి

సత్తుపల్లిరూరల్, మే8 (ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకంలో భాగంగా కూలీలకు రూ.307పూర్తిస్థాయిలో వేతనాలిచ్చేలా పనులు కల్పించాలని ఏపీడీ చలపతి, డీపీఓ సక్రియలు ఆదేశించారు. గురువారం సత్తుపల్లిలో పర్యటించిన సందర్భంగా మండలంలోని కిష్టారంలో వర్క్‌సైట్‌ను సందర్శించి పలు సూచనలు చేశారు. అనంతరం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీ సెక్రటరీలు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆర్‌సీహెచ్. నాగేశ్వరరావు, ఎంపీవో కృష్ణ ఉన్నారు.

స్కిల్ డెవలప్‌మెంట్‌తో ఉద్యోగ అవకాశాలు



ఒప్పంద పత్రాన్ని అందిస్తున్న కంపెనీ ప్రతినిధి

సత్తుపల్లి, మే8 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలను నేర్పించడం వలన ఉద్యోగావకాశాలను త్వరగా పొందవచ్చని మదర్‌థెరిస్సా అటానమస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చలసాని హరికృష్ణ అన్నారు. గురువారం కళాశాలలో మాట్లాడుతూ సింగపూర్‌కు చెందిన హెమోటిక్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీతో మదర్‌థెరిస్సా అటానమస్ ఇంజనీరింగ్ కళాశాల ఎంవోయూ ఒప్పందం జరిగిందని ఆయన తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా రెండేళ్ల కాలవ్యవధిలో (2025-27) బీటెక్, సీఎస్సీ, సీఎస్ఎం విద్యార్థులకు వివిధ రకాల స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ల ద్వారా ఇంటర్నేషనల్ ఇంటెన్‌షిప్‌లు, ప్లేస్‌మెంట్స్ పొందేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ, కరస్పాండెంట్ చలసాని సాంబశివరావు, చైర్మన్ కంచర్ల సత్యనారాయణ, అకడమిక్ డైరెక్టర్ డా.ఏబీ.శ్రీనివాసరావు, ఇంజనీరింగ్ డీన్ డా.జాకీర్‌హుస్సేన్, ఐక్యూ ఏసీ కో-ఆర్డినేటర్ డా.ఎంవీ.రామచంద్రరావు, సీఎస్సీ విభాగాధిపతి పీ.మారేశ్వరరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

కోటమైసమ్మతల్లి ఆలయంలో వేలం

కారేపల్లి, మే8(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కోటమైసమ్మతల్లి ఆలయంలో గురువారం వేలం పాట నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో కొబ్బరిచిప్పలు పోగుచేసుకోవడం, ఆలయం పరిధిలోని పలు దుకాణాల సమాదాయానికి, శుభాకార్యాలయాలకు సంబంధించిన టెంట్ సామాగ్రి పంపిణీ కోసం వంటివాటికి ఆలయ సంబంధిత ఎండోమెంట్ అధికారులు వేలం నిర్వహించారు. గత ఏడాది ఒకో దుకాణానికి రూ.21,800 ఉండగా, ఈ ఏడాది రూ.31,800 వరకు ధర పలికింది. అదే విధంగా టెంట్ సామాగ్రి గత సంవత్సరం రూ.3లక్షల 50 వేలకు పాటకాగా ఈ ఏడాది రూ.3లక్షల 65 వేలకు దస్రు అనే వ్యక్తి దక్కించుకున్నా డు. కార్యక్రమంలో దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ ఎం.అనిల్, ఈవో వేణుగోపాలచార్యులు, పగడాల మోహన్‌కృష్ణ, సత్యం పాల్గొన్నారు.

సోలార్ లైట్ల వితరణ

పెనుబల్లి, మే 8 (ఆంధ్రజ్యోతి): పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో సోలార్ లైట్లను ఎమ్మెల్యే మట్టా రాగమయి, సింగరేణి ప్రాజెక్టు ఆఫీసర్ ఎస్‌వీఆర్ ప్రహ్లాద్ సూచనల మేరకు ఏర్పాటు చేసినట్లు వైద్యాధికారి కిరణ్‌కుమార్ తెలిపారు. సింగరేణి నిధుల నుంచి గిరిజన ప్రాంతమైన పెనుబల్లి ఆసుపత్రికి ఆరు సోలార్ లైట్లు కేటాయించడం పట్ల సింగరేణి అధికారులకు ఎమ్మెల్యే రాగమయి కృతజ్ఞతలు తెలిపారు.

కలెక్టర్‌కు సన్మానం



కలెక్టర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

వైరా, మే 8 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సమక్షంలో కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌ను వైరా మండలంలోని గరికపాడు సొసైటీ డైరెక్టర్ మేరుగు రత్నరాజ్ సన్మానించారు. గురువారం ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాల నూతన భవన సముదాయ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి వచ్చిన మంత్రి రాజనర్సింహ సమక్షంలో కలెక్టర్‌ను శాలువాతో సన్మానించారు. గరికపాడు గ్రామంలో అనేక సంవత్సరాల నుంచి అధ్వానంగా ఉన్న కల్వర్టు నిర్మాణానికి కలెక్టర్ తాము కోరిన వెంటనే నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతగా సన్మానం చేశామని రత్నరాజు తెలిపారు. ఆతర్వాత మంత్రి రాజనర్సింహను కూడా సన్మానించారు. నందిగామ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం

మధిరటౌన్, మే8(ఆంధ్రజ్యోతి): మధిర బంజార కాలనీ శ్రీలక్ష్మీ పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి దేవాలయ 16వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం రాత్రి నిర్వహించిన కల్యాణం వైభవంగా జరిగింది. వైఖానస ఆగమ శాస్త్ర పండితులు వేదాంతం సుధీర్‌నాథ్ ఆచార్యులు, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస అనంతాచార్యుల ఆధ్వర్యంలో కల్యాణ తంతును నిర్వహించారు. తిరుమల తిరుపతిలో నిర్వహించినట్లు వైఖానస ఆగమ శాస్త్రం ప్రకారం కల్యాణం నిర్వహించారు. ప్రత్యేక అభిషకాలు నిర్వహించిన అనంతరం, విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, నవ దేవాత్య హోమములు తరువాత హోమశాలలో దంపతుల చేత ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నమాచార్య సంకీర్తనలు, మహిళా కోలాట బృందం వారు నిర్వహించిన ప్రదర్శనలు అలరించా యి. ఈ కార్యక్రమంలో మల్లాది వాసు, కళ్యాణపు పుల్లారావు, గొండేల ముత్తయ్య, నాగిరెడ్డి, కోనేరు లీలాశంకర్, కటకం నరసింహరావు, చీదిరాల సత్యనారాయణ తదితరులున్నారు.



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



వేంకటేశ్వరస్వామి వేషధారణలో చిన్నారులు

జిల్లా జైలును సందర్శించిన న్యాయాధికారి



ఖైదీల హాజరు పట్టికను పరిశీలిస్తున్న న్యాయాధికారి

ఖమ్మం లీగల్, మే 8 (ఆంధ్రజ్యోతి): న్యాయసేవాధికారసంస్థ కార్యదర్శి చంద్రశేఖరరావు గురువారం జిల్లా జైలును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఖైదీల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఖైదీలకు ఉన్న హక్కులను గూర్చి వివరిస్తూ జైల్లో వారికి కల్పిస్తున్న సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఖైదీల హాజరు పట్టికను తనిఖీచేశారు. కార్యక్రమంలో జైలు సిబ్బంది, డిఫెన్స్ కౌన్సిల్ హనుమంతరావు పాల్గొన్నారు.

ఔట్ సోర్సింగ్ కార్మికుల వేతనాలు చెల్లించాలి



వినతిపత్రాన్ని అందిస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు

ఖమ్మం కలెక్టరేట్, మే 8(ఆంధ్రజ్యోతి): జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులకు గత రెండు నెలల జీతాలు చెల్లించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకి సీఐటీయూ, టీయూసీఐ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు తుమ్మ విష్ణువర్ధన్, టీయూసీఐ జిల్లా కార్యదర్శి జి.రామయ్యలు మాట్లాడుతూ చాలీచాలని జీతంతో పనిచేస్తున్న కార్మికులకు రెండు నెలలుగా జీతాలు లేకపోవడంతో కార్మికుల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయని తెలిపారు. సెలవులు పెట్టుకొని రోజవారి కూలి పనులకు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందని జీతాలు ఇవ్వాలంటూ కాంట్రాక్టర్‌కు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

సర్వమత ప్రార్థనల్లో పట్టాభి యూత్ సభ్యులు

కల్లూరు, మే8 (ఆంధ్రజ్యోతి): డీపీఆర్ ట్రస్టు చైర్మన్, బీఆర్ఎస్ యువజన నాయకుడు పట్టాభి రామ్ ఆరోగ్యక్షేమాన్ని ఆకాంక్షిస్తూ గురువారం కల్లూరులో పట్టాభి యూత్ ఆధ్వర్యంలో సర్వమత ప్రార్థనలు చేశారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాపాయం నుంచి తృటిలో తప్పించుకోని ఆయన బయటపడ్డాడు. స్వల్పగాయాలతో హైదరాబాద్‌లో వైద్య చికిత్స అనంతరం క్షేమంగా ఇంటికి చేరుకున్నారు. మండలంలోని లింగాల గ్రామానికి చెందిన పట్టాభి సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ముఖ్య అనుచరుడు. ఈ కార్యక్రమంలో పట్టాభి యూత్ సభ్యులు కళ్యాణపు కిషోర్, ఇర్ఫాన్, హరీష్, సాయి, ఇమ్రాన్, తదిరులు పాల్గొన్నారు.

భారత సైన్యానికి సంఘీభావంగా ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

కారేపల్లి, మే8(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో గురువారం సీపీఎం కమిటీ ఆధ్వర్యంలో భారత సైన్యానికి సంఘీభావంగా మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా సీపీఎం జిల్లా నాయకుడు కొండెబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశమంతా ఏకతాటిపై నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కె.నరేందర్, తలారి దేవప్రకాష్, ముక్క సీతారాములు, బందేలీ, ముండ్ల ఏకాంబరం, రామమల్లు, కృష్ణ పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ విజేత కాకర్లపల్లి



బహుమతి అందుకుంటున్న కాకర్లపల్లి జట్టు కెప్టెన్

సత్తుపల్లిరూరల్, మే8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తుంబూరులో వేంచేసియున్న లక్ష్మీనృసింహస్వామి, కల్యాణస్వామి ఆలయాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నీ విజేతగా కాకర్లపల్లి జట్టు నిలిచింది. గురువారం గ్రామంలో నిర్వహించిన ఫైనల్ మ్యాచ్‌లో వేంసూరు మండలం దుద్దేపూడి జట్టుపై 4వికెట్ల తేడాతో కాకర్లపల్లి జట్టు గెలుపొందింది. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో కూసంపూడి అనిల్, తాళ్లూరి నరసింహారావు, మోరంపూడి చందు, మోరంపూడి ఉదయ్, ఉండవెల్లి శ్రీకాంత్, పీఏసీఎస్ అధ్యక్షుడు చిలుకుర్తి కృష్ణమూర్తి, మాజీ ఉప సర్పంచ్ మోరంపూడి శ్రీనివాసరావుల పాల్గొన్నారు.


రిటైర్డు ఎంఈవోకు నివాళి



శేషభూషణం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రముఖులు

తల్లాడ, మే8(ఆంధ్రజ్యోతి): తల్లాడలో ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన రిటైర్డు ఎంఈవో బాజోజు శేషభూషణంకు పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. గురువారం తల్లాడలో శేషభూషణ దశదినకర్మ జరిగింది. ఈసందర్భంగా శేషభూషణం చిత్రపటానికి ఆంధ్రజ్యోతి పూర్వ సంపాదకుడు కె.రామచంద్రమూర్తి, ప్రముఖ వైద్యులు డాక్టర్ వేమిశెట్టి ఉపేందర్‌రావు, డాక్టర్ గుంటుపల్లి సత్యం, కోటమర్తి రాధాకృష్ణమూర్తి, రిటైర్డు ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్‌బాబు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కళ్యాణం కృష్ణయ్య, సుబ్బయ్య, దగ్గుల రఘుపతిరెడ్డి, కె.రామకృష్ణ చల్లా కృష్ణారావు తదితరులు నివాళులర్పించారు.

పోస్టల్ సేవలను చేరువచేయాలి



బహుమతులు అందిస్తున్న వీరభద్రరావు

మధిరటౌన్, మే8(ఆంధ్రజ్యోతి): ప్రజలకు పోస్టల్ సేవలు మరింత విస్తృతపరిచేలా సిబ్బంది సేవలు అందించాలని మధిర హెడ్ పోస్టాఫీస్ సూపరింటెండెంట్ వీరభద్రరావు అన్నారు. గురువారం మధిర పోస్ట్ ఆఫీస్‌లో జరిగిన కార్యక్రమంలో గత ఏడాది ఉత్తమ సేవలు కనబరిచిన సిబ్బందికి బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. చిన్న పిల్లల నుంచి సీనియర్ సిటిజన్ల వరకు పోస్టాఫీసుల్లో అనేక పొదుపు పథకాలు ఉన్నాయని పేర్కొన్నారు. జాతీయ బ్యాంకులకు ఏమాత్రం తగ్గకుండా పోస్టాఫీసుల్లో అన్ని సేవలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ ఇన్‌స్పెక్టర్ కోటేష్, తదితరులు పాల్గొన్నారు.

యాదవులు అన్ని రంగాల్లో రాణించాలి

» తెలంగాణ యాదవ విద్యావంతుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు చెలికాని వెంకట్



సమావేశంలో పాల్గొన్న యాదవసంఘం నాయకులు

పెనుబల్లి, మే 8 (ఆంధ్రజ్యోతి): యాదవులు విద్యా, ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో అభివృద్ధి సాధించాలని తెలంగాణ యాదవ విద్యావంతుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు చెలికాని వెంకట్ పిలుపునిచ్చారు. గురువారం వీఎంబంజర్‌లో జరిగిన యాదవ విద్యావంతుల ఐక్యవేదిక జిల్లా మహాసభల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యావంతుల శిక్షణ తరగతుల్లో జిల్లా అధ్యక్షుడు చెక్కిలాల మోహన్‌రావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగా సీతరాములు, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, పసల శ్రీనివాసరావు, కట్టబోయిన మోహన్‌రావు, కర్రీ కుటుంబరావు, గుమ్మా రోశయ్య, జిల్లా మహిళా అధ్యక్షురాలు ఇందుమతి, గోసు వీరభద్రరావు, కొప్పుల గోవిందరావు, గాయం తిరుపతిరావు పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత



చెక్కును అందిస్తున్న చీఫ్ మేనేజర్ టీవీఎస్.రామలింగేశ్వరరావు

సత్తుపల్లిరూరల్, మే8 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన బ్యాంక్ ఖాతాదారుడి కుటుంబానికి రూ.20లక్షల చెక్కును స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ టీవీఎస్.రామలింగేశ్వరరావు గురువారం అందజేశారు. మండలంలోని చెరుకుపల్లికి చెందిన కుంజా రాఘవులు (47) గతేడాది నవంబర్ 25న చంద్రాయపాలెం వద్ద టిప్పర్ లారీ ఢీకొని మృతిచెందాడు. ఈ క్రమంలో తమ బ్యాంక్ ఖాతాదారుడు అవ్వడంతో పాటు రూ.1000ప్రమాద బీమాగా చెల్లించినందున ప్రమాద బీమాగా రూ.20లక్షల ఇన్సూరెన్స్ క్లయిమ్‌ను ఖాతాదారుడి భార్య లక్ష్మికి అందజేశామన్నారు. కార్యక్రమంలో బీడీఎం బీ.రాజా, బొమ్మారెడ్డి విజయకుమార్‌రెడ్డి, బ్యాంక్ సిబ్బంది ఉన్నారు.

వ్యవసాయ కూలీలను ఆదుకోవాలి

తిరుమలాయపాలెం, మే8(ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతంలో శ్రమదోపిడికి గురవుతున్న వ్యవసాయకూలీలను ఆదుకోవాలని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య, కమ్మకోమటి నాగేశ్వరరావు కోరారు. గురువారం మండలంలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నాయని, సామాన్య ప్రజలకు ఏదీ అందుబాటులో లేదన్నారు. వ్యవసాయ కూలీలు సరైన పనిలేక ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్లి వెట్టిచాకిరి చేస్తున్నారన్నారు ఉపాధి కూలీలకు రూ.600 వేతనం ఇవ్వాలన్నా రు. బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో పయనిస్తుందన్నారు. వెంకటేశ్వర్లు, వెంకన్న, పి.వెంకటస్వామి, బానోతు శంకర్, ఉన్నం నాగేశ్వరరావు, బండి వీరయ్య, వెంకన్న, నామా అప్పారావు పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో పూజలు

సత్తుపల్లి, మే8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తుంబూరులో బ్రహ్మోత్సవాలు జరుపుకుంటున్న లక్ష్మీ నృసింహ స్వామివారి దేవస్థానంలో గురువారం రాత్రి భూ సమేత లక్ష్మీ నృసింహస్వామివారి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేపట్టారు. నేడు స్వామివారి గ్రామోత్సవంతో పాటు ఉదయం సుదర్శన లక్ష్మీ నారసింహ యజ్ఞం తదితర పూ జా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది.



లక్ష్మీ నృసింహస్వామి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

తుంబూరులో నిర్వహిస్తున్న వార్షిక బ్రహోత్సవాల సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవెంకట వీర య్య హాజరయ్యారు. ఆయనను ఆల య కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కూసంపూడి రామారావు, కూసంపూడి మహే ష్, చిలుకుర్తి కృష్ణమూర్తి, శ్రీనివాసరావు, కొప్పుల అప్పారావు, దేవరపల్లి ప్రసాద్, మోరంపూడి శ్రీనివాసరావు, తా ళ్లూరి రామారావు, వడ్డే వెంకటేశ్వరరావు, వల్లభనేని పవన్, పర్వతనేని వేణు, కాల్నేని వెంకటేశ్వరరావు, మేడా జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యే సండ్రను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

పెద్దమ్మతల్లి తిరునాళ్లు

సత్తుపల్లిరూరల్, మే8 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని అయ్యగారిపేటలోని నాలుగు రోజుల పాటు నిర్వహించే నాయకపోడు గిరిజనుల పెద్దమ్మతల్లి తిరునాళ్ల గురువారం ప్రారంభమైనాయి. ఈ సందర్భంగా పట్టణంలోని అయ్యగారిపేట, అంబేద్కర్ నగర్ గ్రామ పురవీధులలో పెద్దమ్మతల్లిని ఊరేగింపుగా తీసుకెళ్లగా భక్తులు నీళ్ల ఆరబోసి మొక్కుకున్నారు. తిరునాళ్లకు భక్తులు వేలాదిగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకోవాలని ఆలయ కమిటీ నిర్వాహకులు కోరారు.



పెద్దమ్మతల్లిని ఊరేగిస్తున్న భక్తులు